నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 27 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా ఇటీవలే నియమి తులైన బక్కి వెంకటయ్యను సంగారెడ్డి డీసీసీబీ కార్యాలయంలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ మాణిక్యం, డీసీసీబీ డైరెక్టర్లు సీఈవోలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకి సంబంధించిన తన సహచర మిత్రడు బక్కి వెంకటయ్యను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా సీఎం కేసీఆర్ నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ శుభ సందర్భంగా బక్కి వెంకటయ్య చేతులమీదుగా నూతన డీసీసీబీ ఆడిట్ కార్యాలయన్ని తోటి సహచర డీసీసీబీ డైరెక్టర్లు, చైర్మెన్, వైస్ చైర్మెన్, సీఈవో కలిసి ప్రారంభించారు.

ఈనెల 30న టామ్‌కామ్ ఆధ్వర్యంలో డ్రైవ్ కం వర్క్‌షాప్

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) రిక్రూట్మెంట్ ఏజెన్సీ విదేశీ ఉద్యోగ నియామకాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. యూఎస్‌ఏ, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యూకే, జర్మనీ ఇతర యూరోపియన్ దేశాల్లో అర్హత కలిగిన నర్సులు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ కార్మికుల డిమాండ్ దృష్ట్యా. సురక్షిత చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ, భాష నైపుణ్యాలను అందించి విదేశీ ఉద్యోగ నియామకాలు అందించడానికి టామ్ కామ్ ప్రభుత్వ మరియు ప్రైవేటు ఏజెన్సీలతో భాగస్వామ్యం కలిగి ఉందన్నారు. అందులో భాగంగా నర్సింగ్ సంబంధిత ఉద్యోగ అవకాశాల గురించి సమాచారం అందించడానికి సంగారెడ్డి జిల్లాలో ఈనెల 30న ఎమ్మెన్నార్ నర్సింగ్ కళాశాలలో నమోదు డ్రైవ్ కం వర్క్ షాపును నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు తాజా(లేటెస్ట్) రెజ్యూమ్ తో పాటు డ్రైవ్‌కు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు www.tom-com.telangana.gov.in వెబ్‌సైట్ చూడాలని, లేదా 63022922450 / 7893566493 లను సంప్రదించాలన్నారు.

గీతమ్‌లో మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ యేడాది అక్టోబర్ 11-13 తేదీల్లో 'ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో పురోగతి' అనే అంశంపై మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆధునిక ఘనీభవించిన పదార్థ భౌతిక శాస్త్రంలో ముఖ్యమైన, తాజా పరిణామాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులు ఒకరికొకరు తెలియజేసుకునే క్రియాశీల వేదికను అందించడం, ప్రస్తుత పరిశోధనలోని ఆసక్తికర అంశాలు, వినూత్న ఆలోచనలను పరస్పరం నూర్పిడి చేసుకోవడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. ఘనీభవించిన పదార్థ సరిశోధనలో భవిష్యత్తు సోకడలపై దృక్పథాన్ని అందిస్తుందని, సంభావ్య సహకారాన్ని పెంపొందించే అవకాశాలను శోధించేలా ఈ సదస్సు ప్రేరేపిస్తుందన్నారు. అనుభవజ్ఞుల స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు ఉంటాయని, యువ శాస్త్రవేత్తల గోడ పత్రికల ప్రదర్శన (పోస్టర్ ప్రెజెంటేషన్) కూడా ఉంటుందన్నారు. ఈ సదస్సులో పత్ర సమర్పణ చేయొచ్చని, నాణ్యమైన పరిశోధనా పత్రాలను ఎంపిక చేసి క్షుణ్ణంగా సమీక్షించిన ప్రొసీడింగ్ లో ప్రచురిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు https://forms.glels.JkeDxwwpLifsoCkg లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం సదస్సు నిర్వాహకులు డాక్టర్ ఐవీ సుబ్బారెడ్డిని 96181 77690ద్వారా సంప్రదించాలన్నారు. icacmp_2023@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని, లేదా www.gitam.edu/ICACMP2023ని సందర్శించాలని సూచించారు.

చంద్లాపూర్‌లో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల పర్యటన



నవతెలంగాణ-చిన్నకోడూరు

మండలంలోని చంద్లాపూర్‌కు చెందిన రైతులు పట్టు సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఈ విషయం తెలిసి.. సెంట్రల్ సెరికల్చర్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ మైసూర్ సెంట్రల్ సిల్క్ బోర్డు నుంచి క్షేత సహాయకులు వర్షాగౌడ్, ములుగు పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా. వినోద్ కుమార్ యాదవ్, ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ సంచాలకులు- ఇంద్రసేనారెడ్డి, క్షేత్ర సహాయకులు రాఘవేంద్ర, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ లింగం తదితరులు మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేసి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు.. అధికారులతో మాట్లాడుతూ పట్టు సాగు చాలా సులువని.. నెల వరకే పంట పూర్తవుతుందని తెలిపారు. వంద డీఎఫ్ఎల్స్కు వంద నుంచి వంద పదికిలోల దిగుబడి సాధిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ముఖ్యంగా పట్టు పురుగులకు మొదటి దశ నుంచి నాణ్యమైన ఆకు ఆహారంగా వేస్తున్నట్టు చెప్పారు. నాణ్యమైన ఆకు వచ్చేందుకు సేంద్రీయ ఎరువులు వినియోగం, రెయిన్ గన్‌తో నీరు అందించడం తదితర పద్ధతులు అవలంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే షెడ్డులో పట్టు పురుగులకు అనుగుణంగా వాతావరణం కల్పిస్తున్నామన్నారు. వేడి ఎక్కువగా ఉన్న సమయంలో ఫాగర్స్ ద్వారా చల్లటి వాతావరణం కల్పించడం జరుగు తుందన్నారు. పంట అయిపోయాక డిసెన్సెక్షన్ చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. మొదటి నుంచి నాలుగో దశ వరకు పురుగులు విశాలంగా ఉండే లా చర్యలు. తీసుకుంటున్నామన్నారు. ఇలా అన్నింటిని జాగ్రత్తగా పాటిం చడం పట్ల వందకు వందశాతం సక్సెస్ సాధిస్తున్నట్లు వివరించారు. పట్టు సాగుకు సెంట్రల్ సిల్క్ బోర్డు నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందు తునా యన్నారు. దీంతో అధికారులు రైతులను అభినందించారు. వారి భూము ల్లోని మట్టిని, పట్టు ఆకులను, వ్యవసాయ బావిలోని నీటిని పరీక్షల నిమిత్తం సేకరించి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పట్టు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులను వేధిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

భోజనం, మరుగుదొడ్లు బాగా లేవని అడిగినందుకు జోగిపేట్ ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థులను టార్గెట్ చేస్తూ వార్డెన్ నర్సింలు వేధిస్తున్నాడని.. ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అలాగే జోగిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. జోగిపేట్ ఎస్సీ కళాశాల హాస్టల్‌లో బాత్రూమ్స్, భోజనం బాగాలేదని వార్డెన్‌ను అడిగి నందుకు 15 మంది విద్యార్థులను వార్డెన్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులను తన వైపు మళ్లించుకుని జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ చేయి స్తూ.. కొట్టిస్తున్నాడని ఆరోపించారు. ఫైనల్ ఇయర్ విద్యా ర్థులను మందుకు బానిసలుగా చేస్తున్నాడన్నారు. రెండ్రోజుల నుంచి టిఫిన్, భోజనం సమయంలో విద్యార్థుల దగ్గరి నుంచి ప్లేట్స్‌ను లాగేసుకుంటున్నాడని.. అడిగితే బెది రింపులకు పాల్పడుతున్నాడన్నారు. వార్డెన్ వేధింపులు భరించలేక వేరే జిల్లాకు చెందిన కొంతమంది విద్యార్థులు హాస్టల్ నుంచి కూడా వెళ్లిపోయా రన్నారు. ఇదే విషయమై కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగితే.. 'మా హాస్టల్ మా ఇష్టం.. మీరెవరు అడగడానికి' అని ఇష్టానుసారంగా మాట్లాడిం దన్నారు. గతంలో స్కాలర్షిప్స్ రాని విద్యార్థులను పెట్టుకొని వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకున్న పరిస్థితులు కూడా ఉన్నా యన్నారు. ఇలా విద్యార్థులను బెదిరిస్తున్న వార్డెన్ నర్సిం లును వెంటనే తొలగించాలన్నారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమా ల్లో సంగారెడ్డిలో జిల్లా అధ్యక్షులు మహేష్, నాని, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, ప్రసాద్, ,సాయి తేజ, రాజు, కృష్ణ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

నవతెలంగాణ-జోగిపేట



విద్యార్థులకు భోజనం పెట్టనంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న వార్డెన్ నర్సింలు తీరును జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని జోగిపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. స్కాలర్ షిప్‌కు ధరఖాస్తు చేయని వారు హస్టల్ నుంచి వెళ్లిపోవాలని జోగిపేట ఎస్సీ బాలుర కళాశాల హస్టల్ వార్డెన్ నర్సింలు విద్యార్థులను వేధిస్తున్నాడని ఆరోపించారు. విద్యార్థులు హస్టల్‌లో చేరాలంటే కళాశాల బోనాఫైడ్ సర్టిఫికేట్ ఉంటే సరిపోతుందని, స్కాలర్‌షిప్ అప్లికేషన్‌కు హస్టల్‌లో చేరడానికి సంబంధమేమి ఉండదన్నారు. జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 20 మంది ఇంటర్ విద్యార్థులను స్కాలర్ షిప్ అప్లికేషన్ చేయలేరన్న సాకుతో వార్డెన్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడ న్నారు. స్కాలర్‌షిప్ దరఖాస్తుకు డిసెంబర్ 31 వరకు సమయం ఉందని, ఈ విషయాన్ని వార్డెన్‌కు తెలిపామన్నారు. అయినప్పటికీ అవేవి పట్టించుకోకుండా విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని చెప్పడం సరికాదన్నారు. వార్డెన్ నర్సింలు, వాచ్‌మెన్ శ్రీనివాస్‌లు హస్టల్ గదిలో బయట వ్యక్తులతో కలిసి మద్యం, సిగరేట్లు సేవిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు వీరిద్దరి బాధను తట్టుకోలేక తమ దృష్టికి గతంలోనే తీసుకురాగా.. వార్డెన్‌తో తాను స్వయంగా మాట్లాడినప్పటికి, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడన్నారు. స్కాలర్‌షిప్ అప్లయ్ చేసుకున్నవారికే భోజనం పెడతానని స్వయంగా తనతోనే చెప్పాడని, ఎంత నచ్చజేప్పే ప్రయత్నం చేసినా పద్దతి మార్చుకోవడం లేదన్నారు. హస్టల్ వార్డెన్ నర్సింలు, వాచ్‌మెన్ శ్రీనివాస్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు సుజాత, గోవర్ధన్‌రెడ్డి, అనిత, మల్లేశం, శ్రీనివాస్, శశికళతో పాటు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు



- కష్టజీవుల పక్షాన ఇళ్ల స్థలాల ఉద్యమం
- సమరశీలంగా అంగన్వాడీల సమ్మె
- వేతనాల పెంపు కోసం ఆశాల నిరవధిక సమ్మె
- జీపీ, మున్సిపల్ కార్మికుల ధర్నాలు
- రైతులు, కూలీల సమస్యలపై వివిద రూపాల్లో ఆందోళనలు
- ఎన్నికలున్నా లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటాలు : గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తిరిగి గెలిచేందుకు పథకాల బూచి చూపి ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుండగా విపక్ష కాంగ్రెస్ 'ఆరు భరోసాల' పేరిట ఆర్భాటం చేస్తుంది. బీజేపీ మతం, కులం పేరిట రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటుంది. పాలక పార్టీలకు భిన్నంగా వామపక్ష పార్టీలైన సీపీఐ(ఎం), సీపీఐలు మాత్రం ప్రజా సమస్యలపై దృష్టి సారించాయి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ, రెండో ఏఎన్ఎం, ఆశా వర్కర్ల వేతనాల పెంపు, మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రైతులకు రుణమాఫీ, ఉపాధి హామీ కూలీలకు పని, వేతనాల పెంపు, అసైన్డ్ భూముల సేకరణ, నిర్వాసితులకు పరిహారం, రేషన్‌కార్డులు, అర్హులైన వారికే దళిత, బీసీ, మైనార్టీ బంధు పథకాల కోసం

పాలక పార్టీలు ప్రజల్ని ఆకర్షించేందుకు అమలుగాని హామీలిస్తున్నాయి. అధికార పార్టీ సంక్షేమ పథకాల్ని తమ వాళ్లకే ఇస్తుండగా విపక్షాలేమో అమలుగాని హామీలిస్తు న్నాయి. వామపక్షాలు మాత్రం జనం ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం), దాని అనుబంధ సంఘాలు పేదలు, కష్ట జీవులు, కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలపై పోరా టాలు చేపట్టాయి. పర్మినెంట్ చేయాలని అంగన్వాడీలు ఎర్రజెండా ఆధ్వర్యంలో సమ్మె పోరాటం చేస్తున్నారు. రెండో ఏఎన్ఎంలు పోరాడుతున్నారు. వేతనాల పెంపు కోసం ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టారు. వెట్టి చేస్తున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు వేతనాల పెంపు, సౌకర్యాల కోసం ఆందోళనలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ అనేక చోట్ల గుడిసెలేసి పోరాడు తున్నారు. వేతన బాకాయిల కోసం మిషన్‌భగీరథ కార్మికులు దీక్షలు చేశారు.

సీపీఐ(ఎం), సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం కాకుండా సమస్యల పరిష్కారం కోసం శ్రమజీవుల పక్షాన నిలబడుతున్నారు.

సమరశీలంగా అంగన్వాడీల సమ్మె

గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్య, వైద్య సేలందిస్తున్న అంగన్వాడీలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల పనులు చేయిస్తున్నాయి. పర్మినెంట్ చేయాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారు. అదే విధంగా గ్రాడ్యుటీ, టీఏడీఏల చెల్లింపు, బీమా, పెన్షన్ సదుపాయంతో పాటు ఇతర సమ స్యల్ని పరిష్కరించాలని అనేక సార్లు పోరాడారు. ప్రభుత్వం హామీలివ్వడంతో పరిష్కరించకపోయే సరికి సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అంగన్వాడీలు సమ్మె పోరాటం చేస్తున్నారు. 16 రోజులుగా వివిద రూపాల్లో నిరసన తెలిపారు. తహ సీల్దార్ కార్యాలయాల ముందు సమ్మె, దీక్షలు, కలెక్టరేట్ల ముట్టడి, వంటా వార్పు, రౌండ్ టేబుల్ సమావేశాలు, అధికా రులకు వినతిపత్రాలివ్వడం వంటి రూపాల్లో సమ్మె కొనసాగి స్తున్నారు. అధికారులు బెదిరింపులకు పాల్పడి అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళాల్ని పగులగొట్టినా లెక్కచేయకుండా పోరాడు తున్నారు. రాష్ట్రంలో 70 వేల మంది ఉమ్మడి మెదక్‌లో పది వేల మంది అంగన్వాడీలు పర్మినెంట్ కోసం మూకు మ్మడిగా పోరాడుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్యమిస్తున్నారు.

పోరాటంలో ఆశాలు, రెండో ఏఎన్ఎంలు..

పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రెండో ఏఎన్ఎంలు సమ్మె చేశారు. డీఎంహెచ్ఓ, ఆయా డివిజన్ కేంద్రాల్లో రెండో ఏఎన్ఎంలు బైటాయించి పోరాడారు. అధికారులు బెదిరించినా భయపడకుండా ఆందోళన చేశారు. వేతనాలు పెంచాలని కోరుతూ ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు. అన్ని మండల కేంద్రాల్లో ఆశాలు ఆందోళన సాగిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేశారు. అదే విధంగా బకాయి వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మిషన్ భగీరథ కార్మికులు సంగారెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేశారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు వేతనాల్ని పెంచాలని, సబ్బులు, టవల్స్, నూనెలివ్వాలని, 8 గంటల పనివిధానం అమలు చేయాలని, యూనిఫామ్స్ ఇవ్వాలని కోరుతూ వివిద రూపాల్లో ఆందోళనలు చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ నాయకత్వం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా కంపెనీల్లో కార్మికులకు వేతనాల పెంపు ఒప్పందాలు చేశారు. వసల కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పోరాడుతున్నారు.





ఇళ్ల స్థలాలు, రైతు, కూలీల సమస్యలపై పోరాటం

ఇళ్లు, స్థలాలాలివ్వాలని పేదలు గుడిసెలేసుకుని పోరాడుతున్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుంది. సంగారెడ్డి, కంది, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో ఇళ్లులేని పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసే సుకున్నారు. వారందరికీ ఎర్రజెండా అండగా నిలబడింది. పోలీసులు దౌర్జన్యం చేసి గుడిసెల్ని కూల్చేసి భయభ్రా ంతులకు గురి చేస్తున్నారు. చాల చోట్ల పట్టాలిచ్చి పొజిషన్ చూపలేదు. పొజిషన్‌లోకి పోతే వెళ్లగొడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలివ్వాలి. ఇళ్లులేని పేదలకు గృహాలక్ష్మీ మంజూరు చేయాలి. రైతులకు రుణ మాఫీ కాలేదు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచి బకాయి వేతనాలివ్వాలి. ఎన్నికలున్నా లేకున్నా పేదల పక్షాన పోరాడుతాం.

గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

సీఎం కేసీఆర్ కులవృత్తిదారులకు లక్ష సాయమిస్తే..

మోడీ అప్పిచ్చి.. మిత్తితో లక్ష ఇస్తుండు

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య



నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్ కులవృత్తులను ఆదుకోవడానికి అప్పు లేకుండా, మిత్తి లేకుండా లక్ష సాయం ఇస్తుంటే.. ప్రధానమంత్రి మోడీ అప్పిచ్చి.. మిత్తి ఇచ్చి.. బ్యాంకుల ద్వారా లక్ష అందిస్తున్నారని.. మన నకల్ సరిగా కొట్టడం లేదని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహన్ని మాజీమంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, ఎంపీపీ సుగుణ దుర్గయ్య, కౌన్సిలర్ శ్రీలత శ్రీహరి లతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీసీలకు చేసే ఆర్థిక సాయం పథకాన్ని మోడీ కాపీ కొట్టారని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ మాటలు చెప్పేవాళ్లయితే.. చేతల్లో చూపేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని.. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు కేసీఆర్ అని అన్నారు. 50 ఏండ్ల నుంచి చేయని అభివృద్ధి, ఇప్పుడు చేస్తామని బాండ్ పేపర్లు రాసిస్తున్నారని, గ్యారంటీ కార్డులు ఇస్తున్నారని.. కానీ కేసీఆర్ అంటేనే గ్యారంటీ, వారంటీ అని అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని ఐలమ్మ తన ఆచరణలో చూపిందని, అందుకే ఆమె పోరాట స్ఫూర్తి, ఉద్యమస్ఫూర్తి అందరికీ మార్గదర్శకమన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని 14 ఏండ్లు పోరాటం చేశారన్నారు. సిద్దిపేటలోని ఓపెన్ ఆడిటోరియంకు చాకలి ఐలమ్మ పేరును పెడుతున్నట్టు ప్రకటించారు. వారంలోపు రజకుల పంక్షన్ హల్ కోసం స్థలం అప్పగిస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ.. రజకులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని, దేశంలో ఏ రాష్ట్రంలో రజకులకు ఉచిత కరెంట్ ఇవ్వడం లేదన్నారు. పట్టుదల గల నాయకుడు మంత్రి హరీశ్‌రావు అని, సిద్దిపేట ఒక రీసెర్చ్ సెంటర్ అన్నారు. సిద్దిపేటలో నిర్మించిన మోడ్రన్ దోబీ ఘాట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచి, అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతో మంది ఉద్యమ కారులను గుర్తించి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా జరుపుతున్నారన్నారు. రైతాంగ పోరాటానికి, సమాజ బాగు కోసం కృషి చేసిన వ్యక్తి చాకలి ఐలమ్మ అని అన్నారు. కొండపాక ఎంపీపీ సుగుణ దుర్గయ్య మాట్లాడుతూ.. తన గెలుపునకు మంత్రి హరీశ్‌రావు కారణమని, రజకుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో నుంచి గంజాయి దొంగలించిన వ్యక్తి అరెస్టు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కోర్టు నుంచి గంజాయిని దొంగలించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి.. గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 19న జిల్లా కోర్టులోని మొదటి అదనపు కోర్టు హాల్ నుంచి సీజ్ చేసిన గంజాయిని గురు తెలియని వ్యక్తి దొంగలించాడు. దీంతో కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోర్టులోనే దొంగతనం జరగడాన్ని సీరియస్ తీసుకున్న పోలీసులు ముమర్మం చేశారు. సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి నేర స్థలంలో సేకరించిన నిందితుడి షూ గుర్తులు, సీసీ పుటేజ్‌ల ఆధారంగా.. నింది తుడు సంగారెడ్డి పట్టణం మగ్దుంనగర్‌కు చెందిన షేక్ మహబూబ్‌గా గుర్తించారు. దీంతో మంగళవారం రోజున నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. కోర్టు హాల్‌లోని జడ్జీ ఛాంబర్‌కు ఉన్న తలుపుల తాళం, బోల్టులకు గల స్క్రూలను టెస్టర్‌తో విప్పి.. కోర్టు హాలులోకి వెళ్లి అందులో మూలకు పెట్టి వుంచిన గంజాయి సంచిని దొంగలించి ఇంటికి తీసుకు వెళ్లినట్టు ఒప్పుకున్నాడు. నిందితుడు ఇదివరకు ఒక దొంగతనం, యాక్సిడెంటు కేసులలో జైలుకు వెళ్ళి వచ్చిన్నట్టు డీఎస్పీ తెలిపారు. గత 14 ఏండ్ల నుంచిస్థానిక జిల్లా కోర్టు ఆవరణలో గల అన్నీ కోర్టుల్లో ఎవరైనా నిందితులకు బెయిల్ జామీను ఇచ్చేదీ వుంటే, అడ్వకేట్లు పిలిస్తే వారి తరపున వెళ్ళి, వారి క్లయింట్స్‌కు బెయిల్ గురించి డబ్బులు తీసుకొని జమానతు ఇస్తుంటాడన్నారు. అందులో భాగంగా సంగారెడ్డి టౌన్ పీఎస్ పరిధిలో జరిగిన ఏటీఎం దొంగతనం కేసులో నిందితులకు జామీను ఇవ్వగా.. వారు కోర్టుకు రాలేదు. దీంతో అతను కోర్టుకు రూ.30 వేలు కట్టాల్సి ఉండడంతో.. ఆ డబ్బుల గురించి గంజాయి దొంగతనం చేసినట్టు డీఎస్పీ వివరించారు. నిందితుడిని అరెస్టు చేసి దొంగలించిన గంజాయి మూటను రికవరీ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. విలేకరుల సమావేశంలో సంగారెడ్డి సీఐ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడి సేవలో ఎమ్మెల్యే, కార్పొరేషన్ల చైర్మెన్లు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ, సాయి రామ్‌నగర్ కాలనీ, పాండురంగ మోహల్లలోనీ శ్రీ ఛత్రపతి శివాజీ యూత్, క్రాంతి సేన గణేష్, బాగారెడ్డిపల్లిలో, సుభాష్ గంజ్‌లో ఏర్పాటు చేసిన గణనాథులను ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తంలు మంగళవారం దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, సార్వజనిక కమిటీ అధ్యక్షులు అల్లాడి వీరేశం, సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహిఉద్దీన్, మాజీ కౌన్సిలర్ మొహమ్మద్ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

ఈత చెట్ల పెంపకానికి ఉచిత కరెంటు, మీటర్లు ఇవ్వండి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈత చెట్ల పెంపకానికి ఉచిత కరెంటుతో పాటు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ 560 ప్రకారం ఈత, తాటి చెట్ల పెంపకానికి బోరపట్ల గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి ప్రభుత్వం మూడెకరాల భూమిని కేటాయించిందన్నారు. హరితహారంలో భాగంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆ స్థలంలో గీత కార్మికులు ఈత మొక్కలు నాటారన్నారు. అయితే అందులో బోరు వేసుకొని డ్రిప్పు సౌకర్యంతో మొక్కలకు నీరు పెడుతున్నామని.. మీటర్ కోసం దరఖాస్తు చేస్తే ఉచిత విద్యుత్ కరెంటు ఇవ్వకుండా కమర్షియల్ విద్యుత్ మీటర్‌ను అధికారులు పెట్టారన్నారు. దీంతో నెలకు రూ.4000 నుండి 5000 వరకు కరెంటు బిల్లు వస్తున్నదన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తున్న ప్రభుత్వం.. ఈత చెట్లకు మాత్రం కమర్షియల్ మీటర్ పెట్టడం దారుణమన్నారు. ఈత చెట్లు పెరిగి కల్లు గీయాలంటే సుమారు 5, 6 ఏండ్లు పడుతుందని.. అప్పటి వరకు కరెంటు బిల్లు లక్షల్లో అవుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి.. ఉచిత విద్యుత్ మీటర్‌ను మంజూరు చేసి కల్లుగీత కార్మికుల ఉపాధికి కాపాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో చేన్నగౌడ్, అంజా గౌడ్, నరసింహ గౌడ్, మల్లేశంగౌడ్, చిన్న నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

- వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలి
- అక్టోబర్ 9న ఛలో హైదరాబాద్
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఏం.అడివయ్య



నవతెలంగాణ-జహీరాబాద్

వికలాంగులకు నెలకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జహీరాబాద్ నియోజకవర్గం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారన్నారు. వారిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలన్నారు. 2016ఆర్‌పీడీ చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, చైర్మెన్, సభ్యులను నియమించాలన్నారు. ధరల పెరుగుదలకు అనుగు ణంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.4016 పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలన్నారు. ఆసరా పెన్షన్లకు ఆదాయపరిమితి విధించే జీవో నెంబర్ 17 రద్దు చేయాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలన్నారు. ప్రతీ వికలాంగుల కుటుంబానికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రం కలిగిన వికలాంగులకు ఆర్టీసీ మరియు రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. 40 శాతం వైకల్యం కలిగిన వారందరికీ బస్పాసులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ నియామకల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకంలో ఐదు శాతం కేటాయించాలన్నారు. బదిరులు, అంధులు,శారీరక వికలాంగుల కోసం గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు.వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రతీ నియోకవర్గస్థాయిలో వికలాంగుల కోసం స్పెషల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోనింటి నర్సింలు, ఆశ్వాక్, నియోజకవర్గ నాయకులు రాజుకుమర్, సంజీవ్, బిస్మిల్లా, శోభరాణి, సుభాష్, అంజాద్, మాణిక్, నారాయణ, చౌహాన్ రెడ్డి, శివరజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఒకరికొకరు మద్దతుగా.. ఆశాలు, అంగన్వాడీలు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నా రంలో అంగన్వా డీలు, ఆశా వర్కర్లు ఒకరికొకరు మద్దతుగా మంగ ళవారం సమ్మెను కొనసాగించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో 16రోజులుగా నిరవధికంగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె ఇటీవల ప్రారంభమైన ఆశా వర్కర్ల సమ్మె శిబిరాల బృందాలు ఒకరికొకరు తమ బాధలను చెప్పుకుంటూ.. తమ కష్టాలను ప్రభుత్వం ఎప్పుడు తీరుస్తుందో అని ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నారు. ఏళ్ల తరబడిగా సేవలందిస్తున్న తమకు ఇకనైనా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల బృందం ప్రతినిధులు సుజాత, రాధిక, జయమాల, నాగమణి, భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు నాగమణి, నజీమా బృందాలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సొంత నిధులతో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు, ఆవిష్కరణ



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్ ప్రాంగణంలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన వీరభద్ర సంఘం, ముదిరాజ్ సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం వెనుకబడిన కులాల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నందికందిలో డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది గ్రామంలో ఎమ్మెల్సీ రూ.5 లక్షలు, మండల గ్రాంటు రూ.2 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారన్నారు. కాగా గ్రామంలో అభివృద్ధి పనులను నాణ్యంగా చేపట్టేలా చూసుకోవాలని సర్పంచ్‌కు సూచించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేన రాజు, ఎంపీటీసీ సునీత సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సడాకుల కృపాకుమార్, రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

విఘ్నాలను తొలగించే గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్‌లో కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదర్శ యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి చింతా ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు చింతా ప్రభాకర్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరిరెడ్డి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పవన్ ,ప్రభూ గౌడ్, మల్లేశం, విష్ణు, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని హంసెల్లిలో రూ.14 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో బీసీ కమిటీహాల్‌ను, చీకుర్తిలో రూ.13 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల తో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను మంగళవారం టీఎస్ఐడీసీ చైర్మెన్ తన్వీర్, స్థానిక సర్పంచ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. గ్రామాలభివృద్ధి కోసం సీసీరోడ్లు, మురుగు నీటి కాలువలు లాంటి నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు సుధారాణి వెంకటరెడ్డి, సరోజిని భూమారెడ్డి, ఎంపీపీ అంజమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, సర్పం చులు నాయకులు నరసింహారెడ్డి, బసవరాజ్ పటేల్, నిరంజన్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, పీటర్ , మారుతి యాదవ్, గౌస్ ఉన్నారు.



మల్లికార్జున స్వామి పల్లకి మహోత్సవంలో నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలం ధనాసిరీ గ్రామంలో మంగళ వారం జరిగిన మల్లికార్జున స్వామి పల్లకి మహోత్సవంలో ఎస్సీ కార్పొ రేషన్ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. కాగా పల్లకి సేవలో పాల్గొనడం ఆనందంగా ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాజు, నాయకులు వినాయక్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, విశ్వ నాథ్, వీరేష్‌కుమార్, అఖిలేష్ యాదవ్,శ్రీనివాస్‌రెడ్డి, ఓంకార్ రెడ్డి, రాజు, విజేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని సాయిరాం నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణపతిని, ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని, బర్దిపూర్‌లోని హనుమాన్ మందిర్‌వద్ద, భవాని మందిర్ వద్ద ప్రతిష్ఠాపించిన గణనాథులను ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై.నరోత్తం సోమవారం రాత్రి దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలో అవదుత్ గిరి మహరాజ్ 108, గ్రామ సర్పంచ్ క్రిష్ణ, జి.నర్సింలు, మాజీ సర్పంచ్ శంకర్, మాణిక్ ప్రభుగౌడ్, నాగన్న పాటిల్, శ్రీకాంత్, అంజయ్య, సుధాకర్, దత్తు, దిగంబర్, నర్సింలు, రమేష్ పాటిల్, గాళప్ప తదితరులు పాల్గొన్నారు.



గడ్డపోతారం అక్రమాలపై విచారణ చేపట్టండి

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం పారిశ్రామిక పంచాయతీ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న అక్రమ వ్యవహారాలపై విచారం చేపట్టాలని పంచాయతీ పాలకవర్గ సభ్యులు జిల్లా పాల న యంత్రంగానికి సోమవారం ప్రత్యేకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గడ్డపోతారం, చెట్ల పోతారం పరిధిలోని సర్వే నెంబర్ 72, 83, 84, 85, 86,86/ఎ, 86/ఎఎ లకు చెందిన వాటిలో లేని భూమిని ఉన్నట్టు.. ఇల్లు నిర్మించకుండానే ఇంటి పర్మిషన్ల వ్యవహారం, ఇంటి నెంబర్ల కేటాయింపు, సౌఖ్య డెవలపర్స్ ఎలైట్ పేరుతో బ్రోచర్లు తదితర వ్యవహారాలపై వెంటనే విచారణ చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి నగేష్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఉప సర్పంచ్ మమత పెంటేష, వీరేశంల బృందంతో కూడిన ప్రతినిధులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో ప్రత్యేకంగా అలంకరించిన వినాయకుడికి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయ కులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు చంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి.వరప్రసాద్ రెడ్డి, దిననాథ్, సతీష్, సురేష్, నారాయణ, సాయి, సంతోష్, భాస్కర్, తారకేశ్, దాస్, మోహన్, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ధైర్యం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ

> నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందూకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.











నవతెలంగాణ-సంగారెడ్డి

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత.. గొప్ప పోరాట యోధురాలు, తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత, ఆత్మ విశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి.. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత అని కొనియాడారు. పెత్తందార్ల అరాచకాలకు ఎదురొడ్డి ధైర్యంగా పోరాటం చేసిందన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు చేసిన పలు ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు కలెక్టరేట్ పక్కనగల చాకలి ఐలమ్మ విగ్రహానికి చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు నామాల నగేష్, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి బీరయ్య యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అనంతయ్య, కల్లుగీత కార్మిక ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కేవీఎస్ అధ్యక్షులు మాణిక్యం, డివిఎంసి మెంబర్ దుర్గాప్రసాద్, పోలీస్ రామచందర్, కూన వేణు, హరిహర ప్రసాద్, కొండల్ స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పూల మాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత అని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపులారం ప్రేమానందం, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, భోజన ప్రజా ఉద్యమాల నాయకులు కళాకారుడు డప్పు రమేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోచారం రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అసూవులు బాసిన వీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కశినివాసు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పట్టణంలోని సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూస్వామ్య పెత్తందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం చాకలి ఐలమ్మ త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై త్వరలోనే ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సొంత నిధులతో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు అఫ్జల్, రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బాలరాజ్, ఆ సంఘం నాయకులు మహేష్, రాజు, రమేష్, వెంకటేష్, ప్రభాకర్, నరసింహ, కృష్ణ, మల్లేష్, శ్రీనివాస్ ,ఎల్లయ్య, రవి, బాలు, ఉదయ్ కుమార్, శ్రీరాములు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

మండలంలోని చిట్కుల్‌లో గల ఐలమ్మ కాంస్య విగ్రహానికి ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్తిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని గతేడాది చిట్కుల్ గ్రామంలో ప్రతిష్ఠించామని గుర్తు చేశారు. అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని స్ఫూర్తిగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గ య్య, కృష్ణ, భుజంగం, వెంకటేష్, రాజ్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారా యణ రెడ్డి, మన రజకసంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ చైర్మెన్ దేవి ప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్ప, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్, వైస్ ఎంపీపీ గౌస్, మాజీ మండలాధ్యక్షుడు నర్సింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మండలంలోని హద్నూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సర్పంచ్ మతంశెట్టి వీరమని రాజ్ కుమార్, గ్రామ పెద్దలు డప్పూర్ సంగారెడ్డి, మాణిక్ రెడ్డి, నర్సారెడ్డి, ప్రవీణ్ కుమార్, సాందాస్, మంగలి మహేష్, పడిగ నాగన్న, నాల్కల్ మండల రజక సంఘం అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, చాకలి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పూల మాల వేసి నివాళ్లర్పించారు. రజక సంఘం భవనానికి కేటాయించిన 5 గుంటల భూమిలో కమ్యూనిటీ మిని ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ, బోర్‌వెల్‌కు పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రజక సోదరులు బట్టలు ఉతకడానికి నూతన ధోబి ఘాట్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇస్త్రీ షాపులు కరెంట్ లో 200 యూనిట్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ బుజ్జి, మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్,మున్సిపల్ కౌన్సిలర్లు స్వప్న - అభిషేక్ షేటాకర్, సంధ్యారాణి - రామకృష్ణ, నర్సింలు, కవిత -విఠల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కుమ్మరి పరమేష్, జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని ఎస్సై రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆమె 128వ జయంతి కార్యక్రమంలో ఎస్సై ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి రజాకార్ల అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు రజిని ప్రియ, విజేందర్ రెడ్డి, సర్పంచ్ జగదీశ్వర్, సంగమిశ్వర్, ఎజాస్ బాబా, ఎంపీ నాగన్న, రజక సంగం మండల అధ్యక్షుడు శ్రీశైలం, రాష్ట్ర నాయకులు రాజకుమార్, శ్రీనివాస్, లక్మాన్, మహేష్, శివన్, రాములు, దత్తు, పందిరి, వింకట్, రాజు, నర్సింలు, పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక సీపీఐ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐలమ్మ నాడు సీపీఐలో చేరి.. పెత్తందారుల, దేశముఖ్‌ల దౌర్జాన్యాలకు వ్యతిరేకంగా యువకుల్ని, రైతులల్ని చైతన్యం చేసిందన్నారు. నైజం రాజు నుంచి దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని లాక్కొని పేదలకు పంపిణీ చేశారన్నారు. అంతటి చరిత్ర కలిగిన చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం నేటి యువత మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సాదక్ అలి, మోయిన్, యాకూబలి, పోచయ్య, తుమ్మపూడి బుజ్జమ్మ పూలమ్మ, నిర్మల, బాయ్, దేవి బాయ్, రైమా బేగం, సుల్తానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి






నవతెలంగాణ-జిన్నారం, గుమ్మడిదల

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని రెండోరోజు ఆశా వర్కర్లు సమ్మె చేపట్టారు. ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె విరమించబోమని వారు స్పష్టం చేశారు.

మండల కేంద్రమైన గుమ్మడిదలలో కొనసాగుతున్న ఆశా కార్మికుల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మంగళవారం ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్మికుల సమస్యల విషయమై గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఆశా కార్మికు లను వెంటనే పర్మినెంట్ చేయాలని, అప్పటివరకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్రిన్ బేగం, సరిత, ఇర్ఫాన్, అంజమ్మ, మంజుల, జ్యోతి, విజయలక్ష్మి, రాణి, లావణ్య సునీత, పుణ్యమా సుహాసిని, యాదమ్మ పాల్గొన్నారు.

మండల కేంద్రమైన జిన్నారంలో ఆశా వర్కర్ల బృందం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్లు నాగమణి, నజీమా బృందాలు పాల్గొన్నాయి.

సదాశివపేట : సదాశివపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్స్ అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాల న్నారు. ఆశా వర్కర్లతో ప్రభుత్వం ఎన్నో రకాల పనులు చేయించుకుంటూ.. కనీస వేతనం కూడా ఇవ్వక పోవడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షుడు వి.ప్రవీణ్ కుమార్, ఆశా వర్కర్స్ శశికళ, స్వప్న, స్వరూప, మాధవి, శోభ, యాదమ్మ, వాణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 11న హైదరాబాద్‌లోని హెల్త్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగారన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు. ఏఎస్ఎం జేఎస్ఎం పోస్టులో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు చేయించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, మరియమ్మ, సంతోష, భాగ్యమ్మ, రేణుక, శిరీష, మానెమ్మ, లక్ష్మి నరసమ్మ, అనసూయ, లక్ష్మి, జయప్రద పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఆశా వర్కర్లు చేపట్టిన రెండో రోజు సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు భారతి, లక్ష్మి, సాయవ్వ సుజాత, తులసి, రేష్మ బేగం, కవిత తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు రెండోరోజు సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె విరమించబోమన్నారు.

16వ రోజుకు అంగన్వాడీల సమ్మె








నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన వంటావార్పులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. గత 16 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. పైగా బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధన కోసం ఆనాడు అంగన్వాడీ సెంటర్‌లు బంద్ చేశామని.. అప్పుడే లేని ఇబ్బందులు ఇప్పుడు బంద్ చేస్తే ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి రూ.26వేల కనీస వేతనమివ్వాలన్నారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు రూ.20లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు యాదగిరి, శశికళ, రజిత, విజయ, లక్ష్మి, సమీరా, వేగం, విజయ, లక్ష్మి, మంజుల, సుజాత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అంగన్వాడీల సమ్మెలో భాగంగా బీరంగూడలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టీచర్‌లు, హెల్పర్లు కవిత, రాణి, లక్ష్మీ, మాధవి, కృష్ణవేణి పాల్గొన్నారు.

జోగిపేట : అంగన్వాడీలు సమ్మెలో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, యూని యన్ నాయకురాలు మంగమ్మ, ఇందిరా, శశికళ, స్వరూప, శేఖమ్మ, పార్వతి, హిమబిందు, అరుణ, జయమ్మ, బాలమణి, ఈశ్వరమ్మ, సాయమ్మ, సుమిత్ర, ప్రమీల, సావిత్రి పాల్గొన్నారు.

ఝరాసంగం : నిరవధిక సమ్మెలో భాగంగా 16 రోజైన మంగళవారం.. అంగన్వాడి టీచర్లు, సహాయకులు మండల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రన్న, ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట 16వ రోజు అంగన్వాడీలు సమ్మె చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే ప్రభుత్వం స్పంది ంచి.. తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరి ం చాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి వట్ పల్లి ఎక్స్‌రోడ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

కంది : మండల కేంద్రంలోని అంగన్వాడీ ఉద్యోగులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సునిత, జమున, నాగరాణి, కవిత, కృష్ణవేణి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
బుధవారం | 27 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీత రెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి

ఆధ్యాత్మిక చింతనతో ఉంటే ప్రతి ఒక్కరికి మనశ్శాంతి ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. కౌడిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాలను సునీతా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవుని కృపతో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి దిశగా ఉండాలని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కార్యక్రమాల్లో సఫలం చెంది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. దేవుని కృపతో యువకులలో నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫురం అధ్యక్షుడు ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్, సీడీసీ మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, వైసీపీ నవీన్ గుప్తా, సాయ గౌడ్, కొండల్ రెడ్డి, విద్యాసాగర్ పటేల్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, కిషోర్ గౌడ్, రాజీవ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కన్నారం అనిల్, శ్రీనివాస్, సంతోష్ గౌడ్, తిరుపతి రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్ కార్యకర్తలు ఉన్నారు.

హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ అగ్రికల్చర్ విద్యార్థినిలు

నవతెలంగాణ-నర్సాపూర్



స్వచ్ఛహత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆవంచ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం రాజస్థాన్ సింఘాని అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు పంచాయతీ పాలకమండలి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు విద్యార్థులకు సూచించారు. అనంతరం అగ్రికల్చర్ విద్యార్థులు మాట్లాడుతూ మొక్కలు పెంచి భావితరాలకు నీడనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ సింఘానియా యూనివర్సిటీ విద్యార్థినిలు సంకిత, కీర్తి, శిరీష, హర్షిత, కావ్య, గ్రామ కార్యదర్శి మల్లేశం, శాస్త్రవేత్త రవికుమార్, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిప్పురవ్వ చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-కౌడిపల్లి



తెలంగాణ వీరనారి, నిప్పురవ్వ చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా కౌడిపల్లి మండలం వెలమకన్నలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేద ప్రజలకు భూములు దానం చేసిన చాకలి ఐలమ్మ తెలంగాణకు ఆదర్శమన్నారు. పోరాట యోధులను ప్రతి ఒక్కరం గౌరవించి వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఉద్యమ వీరులను గౌరవించి అన్యాయాన్ని ఎదిరించినప్పుడే వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తామని తెలిపారు. అనంతరం ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకుగాను ఎమ్మెల్యే మదన్ రెడ్డి 30వేలు అందజేశారు. విగ్రహ దాత సతీష్‌ను ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కయిత లక్ష్మణ్, వైస్ ఎంపి పి నవీన్ కుమార్ గుప్తా, గ్రామ సర్పంచ్ కాజీపేట రాజేందర్, రజక సంఘం మండల అధ్యక్షుడు రాములు, గ్రామ అధ్యక్షుడు పెద్ద బిక్షపతి, జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్, చిన్న చిన్నం రెడ్డి, కృష్ణా గౌడ్, నరహరి, రజక సంఘం సభ్యులు ఉన్నారు.

గల్లంతైన బాలుడి శవం లభ్యం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





మండలంలోని రంగాయపల్లిలో ప్రమాదవశాత్తు చెరువులో పడి నీట మునిగి నలుగురు మృతి చెందగా సోమవారం ముగ్గురిని బయటకు తీశారు. బాలుడు శవం కోసం గాలింపు చర్యలు చేపట్టిన దొరకలేదు మంగళవారం ఉదయం నీటిపై తేలుతూ కనిపించడంతో బాలుడి శవాన్ని బయటకు తీసుకొచ్చారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రంగాయపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన బోనాల పండుగకు గ్రామానికి చెందిన విరంగి చంద్ర ఇంటికి చుట్టపు చూపుగా వర్గల్ మండలం అంబర్పేట గ్రామానికి చెందిన దొడ్డలక్ష్మి , దొడ్డ బాలమణి ఆమె కుమారుడు చరణ్ (10) వచ్చారు . కాగా వారు సోమవారం మధ్యాహ్నం గ్రామ చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లగా బాలుడు చరణ్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. బాలుడిని కాపాడబోయి మరో ముగ్గురు మహిళలు కూడా మృతి చెందిన సంఘటన తెలిసిందే. బాలుడి కోసం పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినప్పటికీ బాలుడి శవం దొరకలేదు. రాత్రి కావడంతో గాలింపును నిలిపేశారు. కాగా మంగళవారం ఉదయం బాలుడు చరణ్ శవం నీటిపై తేలుతూ కనిపించింది. దాంతో గ్రామ ప్రజలు శవాన్ని బయటకు తీసుకువచ్చారు. దాంతో గ్రామ చెరువు వద్ద కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు బాలుడి శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

దళిత బంధు పథకంపై ఊరూరా గ్రామసభలు

నవతెలంగాణ-చిలిపిచేడ్



దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడివో శశి ప్రభ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ దళిత బంధు పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తాం

- పంచాయతీ ఆపరేటర్ల సమ్మె నోటీస్

నవతెలంగాణ-టేక్మాల్



పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని టేక్మాల్ పంచాయతీ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు సంతోష్ అన్నారు. ఈ మేరకు టేక్మాల్ ఎంపీడీవోకు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ రియంబర్స్మెంట్ ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నామన్నారు. ఐదు రోజుల్లో తమ డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి ఉన్నారు

సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-నర్సాపూర్



గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. మంగళవారం గ్రామ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు హైదరాబాదులో ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఎన్ని నిధులు అవసరమో అంచనా వేసి అందించాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి

- ఎంపీపీ కోరబోయిన మంజుల

నవతెలంగాణ- కొల్చారం



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆమె సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజినితో కలిసి చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న సబ్సిడీలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సర్పంచ్ ఉమా రాజాగౌడ్, ఉపసర్పంచ్ చెన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ- చేగుంట: చేగుంట మండల కేంద్రం ఐకెపి ఆఫీస్‌లో ఎఫ్ పీ సి కొరకు అకౌంటెంట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ సంతోష తెలిపారు. అకౌంటెంట్‌లకు మండల స్థానికులై ఉండాలని, బ్యాచిలర్ డిగ్రీ (వ్యవసాయంపై అనుభవం కలిగి ఉండాలి) కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ పరిధిలో క్షేత్ర పర్యటన చేయుటకు ఆసక్తి కలిగి ఉండాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పైవన్నీ కలిగి ఉండాన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తులు మండల ఐకెపి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. 30 వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సంబంధిత ఫోన్ నెంబర్ 8008555602లో సంప్రదించాలన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ
- మెదక్‌లో చాకలి ఐలమ్మ భవనానికి రూ. 50 లక్షలు
- ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి













నవతెలంగాణ-మెదక్

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్లో, మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, వెల్కమ్ బోర్డు వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించిన వీర వనిత, ఎంతోమందికి ధైర్యాన్ని ఇచ్చి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. సంగాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని సంఘాల భవనాలకు భూమిని కేటాయిస్తూ నిధులు మంజూరు చేయాలనే సీఎం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఇదివరకే రజక సంఘానికి భూమి కేటాయించడం జరిగిందన్నారు. చాకలి ఐలమ్మగా నామకరణం చేస్తూ రూ.50 లక్షలను భవన నిర్మాణానికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి శంకర్ నాయక్, సహాయ బిసి సంక్షేమ అధికారి నాగరాజు, మున్సిపల్ చైర్మెన్ చంద్ర పాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, నాయకులు లింగారెడ్డి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలో మంగళపర్తి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మంగళపర్తి గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. స్థానిక సర్పంచి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ అన్నారు. ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారకంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయన్నారు. రజక సంఘం సామూహిక భవనం ఏర్పాటు కోసం రూ. 5 లక్షలు మంజూరు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్‌లతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రజక సంఘం కోఆర్డినేటర్ మల్లేష్ కుమార్ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల ఉప్పలయ్య రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరసింహులు మంగలపర్తి గ్రామ రజక సంఘం అధ్యక్షులు దుర్గ ప్రసాద్ ఉపాధ్యక్షుడు రమేష్ ఆయా గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ గురుమూర్తి గౌడ్. ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్. డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, నరేందర్ గౌడ్ లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రజాకర్లతో పోరాడి భూమిని కాపాడిన తెలంగాణ వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు కడారి ప్రభు, మండల కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షులు వెంకటేశం, సంఘం నాయకులు శివరాజ్, వెంకటేశం, ప్రవీణ్. వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదని చరిత్రకారుల పోరాట పటిమను యువత అందిపుచ్చుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి సూచించారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పొట్టోల్ల లతా వెంకట్ గౌడ్, శాలివాహన సంఘం అధ్యక్షులు దశరథ, బీసీ సంఘం నాయకులు ఇమాంపురం వెంకట్ గౌడ్, వార్డు సభ్యులు లాయిక్, సీఐటీయూ నాయకులు ఆసిఫ్, మండల అధ్యక్షులు రవికుమార్‌లతోపాటు అధిక సంఖ్యలో రజక సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రజక సంఘం రిజర్వేషన్ పోరాటం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ నిజాం రజాకర్లను ఎదిరించిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్, అంబెష్ సతీష్ గులకుంటి శీను, సాయముల శీను, గంగారం భాగయ్య, తులసమ్మ, దుర్గమ్మ, సూర్య కళ, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు . తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతిని గ్రామ రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రాజయ్య, మామిడాల రాజయ్య ,లింగం, రాజు , గుడ్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహిళ చాకలి ఐలమ్మ

- ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు పోరాడాలి
- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్



నవతెలంగాణ-మెదక్

దొరల గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన మహిళ చాకలి ఐలమ్మ అని, ఆమె స్ఫూర్తితో మహిళలు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 128వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ భూమి కోసం భక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమన్నారు. దొరల కాలంలో దొరల గడీలను బద్దలు కొట్టిన మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మించారని బాంచన్ దొర కాలు మొక్కుతా అనే కాలంలో దొరల గుండెల్లో రైళ్ల పరిగెత్తించిన మహిళా చాకలి ఐలమ్మ అని అన్నారు. దొడ్డి కొమరయ్య మరణంతో మరింత ఉద్యమం ఉధృతం చేసి రైతులందరికీ భూములు వచ్చే వరకు పోరాడిందన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ప్రజలను రైతులను కదిలించిందని, నేటి సమాజంలో మహిళలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కన్వీనర్ నవనీత నాయకులు వర్షిణి, పూజ, తదితర విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో అన్ని కులాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్లో చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకల్లో భాగంగా మంగళవారం రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం అనేక పోరాటాలు చేసి వేల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర చాకలి ఐలమ్మకే దక్కిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రజలందరూ మరొకసారి ఆశీర్వదించాలని కోరారు. చాకలి సంఘంకు స్థలంతో పాటు భవనం కూడా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతసాగర్ గ్రామ ఎస్సీసీ కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా ఉండడంతో గ్రామస్తుల్ను విషయాన్ని కొత్త ప్రభాకర్ రెడ్డితో చర్చించగా, తక్షణమే స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ, 5 లక్షలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మిరఘురాం, మండల పార్టీ అధ్యక్షుడు వెంగళరావు, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శివరాజ్, రజక సంఘం అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు, సంఘం సభ్యులు, రవి, బాలయ్య, రాజేష్, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించే పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ రాజార్షి షా పరిశీలించారు. మంగళవారం మనోహరాబాద్‌లోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, మున్సిపల్ పరిధిలోని రావెల్లి గ్రామంలో గల యాదవ భవనాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పట్టణంలో బుధవారం మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటన సందర్భంగా పలు వార్డులు, పెద్ద చెరువు కట్టను పరిశీలించి, మంత్రి పర్యటన వివరాలను తెలుసుకున్నారు. మంత్రి పర్యటనలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. చేపట్టే కార్యక్రమం వివరాలను ప్రజలతో ఏర్పాటు చేసే సభా స్థలాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేష్ ,గడా ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, తాసిల్దారులు శ్రీనివాసరావు, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, డి.ఎస్.పి యాదగిరి రెడ్డి, సీఐ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకుఫైలేరియా వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



ప్రగతి ధర్మారం ఆసుపత్రి వైద్యాధికారులచే నిజాంపేట శ్రీ శంకర హై స్కూల్‌లో ఒకటవ, రెండవ తరగతి విద్యార్థులకు ఫైలేరియా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ చారి, హెల్త్ అసిసెంట్ వెంకటేశ్వర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఏఎన్ఎంలు బాలమణి, అనురాధ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- రూ. 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బస్వరాజ్



నవతెలంగాణ-మెదక్

ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, రూ. 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బస్వరాజ్ డిమాండ్ చేశారు. మెదక్ పోస్టాఫీసు కార్యాలయం చౌరస్తాలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులు ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలకు ఆశాలకు వర్తింపజేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి, ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా ఇసుక అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 నెలల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. 32 రకాల రిజిస్టర్స్‌ను ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మ్‌ను ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకురాలు స్వప్న, రాణి,పద్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆశ వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రేగోడు

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు కల్పించాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ప్రభావతి, మరియమ్మ, పుణ్యమ్మ, మంజుల, వినోద తదితరులున్నారు.

అక్టోబర్ 8 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె బాట

- రూ. 21 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్
- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, ఉపాధ్యక్షులు కడారి నాగరాజు





నవతెలంగాణ-మెదక్

మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 8 నుంచి సమ్మెబాట చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 8 నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో చెల్లిస్తున్నట్లుగా రూ. 21 వేల వేతనాన్ని తెలంగాణలోనూ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ కార్డులను అందించాలన్నారు. ఆదివారం, పండుగ సెలవుల్లో 8 గంటల పని దినాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 8 వరకు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని 13 డిమాండ్లతో మున్సిపల్ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ మల్లయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 8 నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌కు మున్సిపల్ కార్మికులతో కలిసి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు సమ్మె నోటీసు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు అక్టోబర్ 8 నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగానే రూ.21 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి ఇండ్లు ,ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ కార్డులను అందించాలన్నారు. అక్టోబర్ 8 వరకు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని 13 డిమాండ్లతో మున్సిపల్ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పుష్ప, మున్సిపల్ అధ్యక్షులు రాములు, అశోక్, లచయ్య, అనిత, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతా

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

అంగన్వాడి సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ వద్ద అంగన్వాడి టీచర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అంగన్వాడీల సంక్షేమం కోసం కూడా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పర్మినెంట్ చేసి తమిళనాడు తరహాలో వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యుటీ అమలు చేయాలని చెప్పినా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకట సారి అంగన్వాడి టీచర్లు విజయ అంజలి స్వప్న శోభ లక్ష్మి రామలీల తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ నియోజకవర్గ ప్రభారిగా బాలేష్ గౌడ్



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర బీజేపీ నియోజకవర్గాల వారిగా ప్రభారిలను నియమించింది. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్‌కు పార్టీలో అరుదైన గౌరవం దక్కింది. బీజేపీ వేములవాడ నియోజకవర్గ ప్రభారిగా అంబటి బాలేష్ గౌడ్‌ను నియమిస్తూ కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. తనకు ఈ అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులకు అంబటి బాలేష్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి

- ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికలు సమీపిస్తే కాంగ్రెస్, బీజేపీ వాళ్ళు రంగురంగుల మాటలు చెప్తారు, వారి మాయ మాటలు నమ్మొద్దు అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట రూరల్-37, చిన్నకోడూర్-42, నంగునూరు-41, నారాయణరావుపేట-33 మొత్తం 153 మందికి సీఎంఆర్ఎఫ్, నంగునూరు మండలానికి చెందిన 49 మందికి కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరి పెళ్లికైనా రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 12 లక్షల మంది పెళ్లిలకు హార్థిక సాయం అందజేశామని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని మంత్రి హరీశ్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి పథకం యావత్ ప్రపంచంలోని ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని 11వ వారులో. శివసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివసేన యూత్ సభ్యులు జెడ్పీటీసీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పానుగంటి తిరుపతయ్య, శివసేన యూత్ నాయకులు నీరటి కిషోర్, నీరటి సంజీవులు, కొమురవెల్లి యాదగిరి, కనకయ్య, తాటి యాదగిరి, నీల నవీన్ కుమార్, కరుణాకర్, రాజు, చోటు, బోయిని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి పరామర్శ

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామనికి చెందిన బైడ్ల శంకర్ (48) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి.గత రెండు నెలలుగా ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చెక్కల నర్సింలు, బైడ్ల మహేష్, ఉప్పరి కరుణాకర్ ,ప్రభాకర్, మహేష్, గోవర్ధన్ ,తదితరులున్నారు.

హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ పట్టణంలోని అంగడ పేట్ హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య నాయకులు నానాజీ సౌజన్యంతో పులిహోరా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. సీ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని ప్రతి మంగళవారం పులిహోరా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. హనుమాన్ ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు భద్రయ్య, అయ్యప్ప దేవాలయం ప్రధాన కార్యదర్శి బచ్చు రవి, నోముల మహేందర్,నరేష్, గంగిశెట్టి వెంకటేష్, ఉమేష్ ,అంజనేయులు, నాగేంద్రం, బాలు,శేఖర్,రాజ్ కుమార్,జగదీష్, దుబకుంట లచ్చులు, రాము, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



నవతెలంగాణ-తొగుట: అంగన్వాడీ ఉద్యో గులకు ఈఎస్ఐ,పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పిం చాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు వసంత డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ఉద్యోగులు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై పని భారాన్ని మోపుతూనే, అధి కారులతో వేధింపులకు గురి చేస్తుందన్నా రు. సుప్రీంకోర్టు కోర్టు ఆదేశానుసారం కనీస వేత నం రూ.26 వేల వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వా డీ ఉద్యోగులు లక్ష్మీ,ఎల్ల వ్వ,నర్సవ్వ, మల్లవ్వ, భూమవ్వ, జగదాంబ, జయ లక్ష్మి ఉన్నారు.

ఊర చెరువులోనే నిమజ్జనోత్సవం

- సర్పంచ్ ద్యావనపల్లి మంజుల



నవతెలంగాణ-బెజ్జంకి: మండల కేంద్రంలోని వినాయక ప్రతిమల నిమజ్జనోత్సవం ఈ యేడు నుంచి ఊర చెరువులోనే నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని సర్ప ంచ్ ద్యావనపల్లి మంజుల తెలిపారు. అయా మండపాల నిర్వహాకులు సమయాత్తమవ్వాలన్నారు. బుధవారం వినా యక నిమజ్జనోత్సవాలకు ఊర చెరువు వద్దకు అయా మండపాల నిర్వహాకులు తమ వినాయక ప్రతిమలను తరలించాలని సర్పంచ్ మంజుల సూచించారు.

ఆలయం అభివృద్ధికి సీఎం కృషి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ పట్టణంలో ఉమామహేశ్వర రామాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం ఉమామహేశ్వర దేవాలయం వద్ద వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రామాలయం పునర్నిర్మాణం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. అయ్యప్ప జనరల్ స్టోర్ యజమాని శంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్టు దినోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట: ప్రపంచ ఫార్మాసిస్టు దినోత్సవాన్ని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఫార్మాసిస్టు దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛబడిలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఇంచార్జ్ డిఎంహెచ్ రజని, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మాసిస్టు సేవలు కీలకమైందన్నారు. ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడుతారన్నారు. ఫార్మాసిస్టు ఏ రోగికి ఎంత మోతాదులో మెడిసన్ కావాలో అంతే నిర్ధారించి అందిస్తారన్నారు. మందులతో కలిగే ప్రయోజనాలు, దుష్ప్రలితాలు కలుగకుండ మార్గదర్శకం చేస్తారన్నారు. అనంతరం వెల్నెస్ సెంటర్ ఫార్మాసిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయారాణి, కిషోర్, మెడికల్ హెల్త్ డిస్ట్రిక్ అధ్యక్షులు చక్రధర్, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు ఆకుల సంజయ్, ప్రభాకర్, వెంకటేశ్వరరావు, మసూద్ అలీ, పాల నందీప్ కుమార్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం















నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ మట్టిలో పుట్టిన బిడ్డ చిట్యాల ఐలమ్మ వీరత్వానికి ప్రతీక అని, ఆమె పోరాట పటిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కొనియాడారు. చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా మంగళవారం దుబ్బాక పుంపాలిక కేంద్రంలో రజక సంఘం వద్దనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి 17వ వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లంతో కలిసి చైర్ పర్సన్ వనిత పూలమాలలు వేశారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. రజక సంఘం నాయకులు కంచర్ల శివకుమార్, కొన్నేటి సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

తొలి భూపోరాటానికి నాంధి పలికిన వీరనారీ, సామాజిక పరిణామానికి స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మనేనని, అమె పోరాటం స్ఫూర్తిదాయకమని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద సర్పంచ్ మంజుల అధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. వార్డ్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి సర్పంచ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహనికి బీఆర్ఎస్, రజక సంఘం, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. వార్డ్ సభ్యుడు బాలయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గుభిరే మల్లేశం, ప్రజాసంఘాల నాయకులు హజరయ్యారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు,దూల్మిట్ట మండల కేంద్రాలలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు కంఠరెడ్డి జనార్ధన్ రెడ్డి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం రజాకార్లతో వీరోచితంగా పోరాటం చేసిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాచకోని పద్మ వెంకట్ గౌడ్, ఉప సర్పంచ్లు ఎండి ఆరిఫ్, పోతరాజు మధు, పీఏసీఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు బోయిని మనోహర్, రజక సంఘం నాయకులు పిడిశెట్టి రాజు, పిడిశెట్టి గౌరీశ, నాయిని మల్లేశం, నాయిని ప్రభాకర్, భావడ్లపల్లి కృష్ణయ్య, పాల్గొన్నారు

నవతెలంగాణ-జగదేవపూర్

తెలంగాణ పోరాట వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మంగళవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో రజక సంఘాల ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షుడు బాలేశంగౌడ్, సర్పంచ్ కొత్త లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు జై భీంయూత్ గౌరవాధ్యక్షుడు మచ్చ మహేశ్, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు సిరిసిల్ల ప్రసాద్ మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, రజక సంఘం ఉపాధ్యక్షులు యాదగిరి, శ్రీనివాస్, కోశాధికారి బాల్ నర్సయ్య వివిధ గ్రామాలకు చెందిన రజక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128 వ జయంతిని ప్రజ్ఞాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తి అని, తెలంగాణ యావత్ సమాజానికి భానిసత్వాన్ని బద్దలు కొట్టే చైతన్యాన్ని అందించిన ఉద్యమ జ్వాల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, జడ్పీటీసీ పంగ మల్లేశం, మున్సిపల్ కౌన్సిలర్లు మార్కంటి వరలక్ష్మీ కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, బూర్గుపల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి,కుర్రె సాయి, ఎల్లా వెంకటేశం, ఎక్కలదేవి కనకయ్య యాదవ్, రెడ్డి,ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షులు మెతుకు నర్సింలు, గౌరవ అధ్యక్షుడు మెతుకు శ్రీనివాస్, క్యాషియర్ ఆంజనేయులు, మెతుకు బాలమల్లు, మెతుకు రాములు, దశరథం, సిహెచ్ దుర్గయ్య, మెతుకు కర్ణాకర్, రజకసంగం కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో చాకలి ఐలమ్మ 128 వ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్తాయన్నారు.



ఈ కార్యక్రమంలో మర్కుక్ రజక సంఘం అధ్యక్షులు కరుణాకర్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల కనకయ్య, అజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగ సత్యనారాయణ, పాపోళ్ల రాజు, నవీన్ బాబు, వంశీ, గణేష్, బాలరాజు, అశోక్ సంపత్, ప్రవీణ్ తదితరులున్నారు

నవతెలంగాణ- గజ్వేల్

యువతకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎనలేనిదని భూమికోసం భుక్తి కోసం దొరలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమను యువత అందిపుచ్చుకోవాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లేశం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, రజక సంఘం అధ్యక్షుడు నర్సింలు, గౌరవ అధ్యక్షుడు మెతుకు శ్రీనివాస్, దుర్గయ్య, ఆంజనేయులు, బాలమల్లు, శ్రీధర్, రాములు, సాయిబాబా, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సబ్బుబిళ్ల మీద ఐలమ్మ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములను ఎదిరించిన వీరనారిమని తెలంగాణ ఐలమ్మ అని కొనియాడారు.

సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నాం

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాల ఆవరణలో 67వ సిద్దిపేట క్రీడా సమాఖ్య 2023-24 జిల్లా స్థాయి పాఠశాలల ఆటల పోటీలను మంగళవారం మంత్రి హరీశ్‌రావు క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి హరీశ్‌రావు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా ఆడటం అంతే ముఖ్యమన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు అన్నట్లుగా ఆరోగ్యం బాగా లేకపోతే ఎంత చదివినా, ఎంత డబ్బున్నా ఉపయోగం లేదన్నారు. మీరంతా మీ అభిరుచులకు అనుగుణంగా క్రీడలు ఆడి ఆటల్లో రాణించాలన్నారు. క్రీడలతో ఎలాంటి ఒత్తిడినైనా తట్టుకునే శక్తి వస్తుందని, మీ ఒత్తిడి తట్టుకుని ముందుకు సాగేలా క్రీడలు జీవితంలో ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రతీ విద్యార్థి క్రీడల్లో భాగస్వామ్యమై బాగా ఆడి విజయాలు సాధించాలని కోరారు. విద్య, వైద్యం, రిజర్వాయర్లు, క్రీడలు ఇలా అన్నీ రంగాలలో సిద్దిపేటను ఆల్ రౌండ్ డెవలప్మెంట్ చేసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే సిద్దిపేట స్పోర్ట్స్ డెవలప్మెంట్ కోసం రూ.11 కోట్లు విడుదల చేయిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలు గ్రామీణ ఆటలుగా ఖర్చు లేకుండా ఉన్నదాంట్లో బాగా ఆడేవారని, ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలైన వీటికే దేశస్థాయిలో అవార్డులు, వాటిలో మన రాష్ట్రానికి ఎక్కువ అవార్డులు వస్తాయని తెలిపారు. కొన్ని రాష్ట్రాలలో మానసికంగా తట్టుకోలేని విద్యార్థులు ఫ్యాన్లకు ఉరేసుకుని మరణిస్తున్నారని, అందుకే హాస్ట ల్లో ఫ్యాన్లు కూడా తొలగిస్తున్నా రన్నారు. తల్లిదండ్రులు కూడా పొద్దున్నే 6 గంటలకు పిల్లల్ని మైదానంలోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, క్రీడల వల్ల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గి, క్రమశిక్షణ పెరిగి, ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీనివాసరెడ్డి, డివై ఎస్ ఓ నాగేందర్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ శ్రీదేవి, ఎంఈఓ యాదవ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.





దుబ్బాక అభివృద్ధి రెవిన్యూ డివిజన్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే సిద్దిపేట, గజ్వేల్ ల వలే దుబ్బాక కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం (డిడిఎఫ్)అధ్యక్షుడు, దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసీ ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ తెలిపారు. మూలనపడ్డ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముమ్మాటికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటయితేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను వివరిస్తూ దుబ్బాక డెవలప్మెంట్ (డిడిఎఫ్) ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రామాయంపేటను ప్రకటించినట్లు గానే దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ డివిజన్ జేఏసీ సభ్యులు రాజేష్, శ్రీనివాస్ పలువురున్నారు.

మృతుడి కుటుంబానికి అర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి బైండ్ల శంకర్ (48) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ , జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ పరామర్శించి, రూ. 10వేల అర్థికసాయం అందజేశారు.వారితో పాటుగా మాజీ బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు పాములపర్తి కర్ణాకర్, వార్డు సభ్యులు గణేష్, చెక్కలి రాములు, మల్లేశం, కనకయ్య, రమేష్ ,తాడేం బాబు,మ్యాకల శ్రీనివాస్, పాల్గొన్నారు.

గ్రామాల అనుసంధానం రోడ్లకు మహర్దశ

- అక్కెనపల్లి నుంచి కొండంరాజ్ పల్లి బీటీ రోడ్డుకు 4 కోట్ల నిధులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు, గ్రామస్తులు
- సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ పార్టీ పాలనలో గ్రామాల అనుసంధానపు రోడ్లకు మహర్దశ నెలకొంటుందని రైతు బంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్‌లు అన్నారు. నంగునూరు మండలంలోని అక్కెనపల్లి నుండి కొండంరాజ్ పల్లి వరకు బీటీ రోడ్ నిర్మాణం కొరకు రూ.4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మంగళవారం రైతులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో గ్రామాలకు వచ్చేందుకు ప్రధాన రోడ్లు కూడా సరిగా ఉండేవి కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో గుంతల రోడ్లు దర్శనమిచ్చేవని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల అనుసంధానపు రోడ్లకు సైతం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులు సరిపడా నిధులను సమకూర్చి మట్టి రోడ్లకు మహర్దశ కల్పిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, గ్రామస్తులు మాట్లాడుతూ అక్కెనపల్లి నుంచి కొండంరాజ్ పల్లి గ్రామం వరకు బీటీ రోడ్ మంజూరు కావడంతో ఇరు గ్రామాలకు ప్రయాణం సాఫీగా, సులభతరంగా మారబోతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ద్వారా రైతులకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేందుకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, వార్డు సభ్యులు లకిడె రాజు, నాయకులు నాగారపు కృష్ణ, రైతులు ధోని నరసయ్య, ధోని యాదగిరి, ధోని సంపత్, సందబోయిన మల్లయ్య, ఎంటె రాజు, లకిడె అజయ్, నేతుల రాములు, నేతుల యాదగిరి, వజ్జెపల్లి మల్లేశం, వజ్జెపల్లి సంపతి, ఐలయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ప్రజావేదిక



- హాజరైన డిఆర్డీవో పిడి కౌసల్యాదేవి

నవతెలంగాణ-మర్కుక్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కూలీలకు 100 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని, మండలాబివృద్దిలో భాగస్వామ్యులు కావాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై రెండవ విడత సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం మర్కుక్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రజానివేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డివో ఏపిడి కౌసల్య దేవి హజరైయ్యారు. గత వారం రోజులుగా మండలంలోని 16 గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించిన పనుల వివరాల నివేదికలను సామాజిక తనఖీ డిఆర్వోలు చదివి వినిపించారు. అనంతరం డిఆర్డీవో ఏపిడి కౌసల్యాదేవి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పాటు, దామరకుంట గ్రామంలో ఉపాది హామీ పనులు బాగా నిర్వహించారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎపిడి ఓబులేష్, సతీష్, కౌసల్యదేవి, డివివో ప్రభాకర్, ఎంపీడివోలు ప్రవీణ్, వెంకటేశ్వర రెడ్డి, ఎంపివో రాజలింగం, సామాజీక తనిఖీ ఎస్ఆర్పీ ప్రదీప్ కుమార్, డీఆర్పీలు బాలు నాయక్,శివకుమార్,,ఉపాది హామీ ఈసీ రాజు,ఉఫాది హామీ టీఏలు ,సర్పంచులు అచ్చంగారి భాస్కర్, ఉప్పరి అరుణ నర్సింలు, ప్యాల స్వరూప మల్లేశం,గాయత్రి బాలనర్సయ్య, ఎంపిటీసి కృష్ణ యాదవ్,ఉపసర్పంచ్ క్వాలిటీ కాంట్ రోలర్ సంతోష్ రెడ్డి,అరీప్ అంజనేయులు,ఈసీ రాజు,సీవోరాజు, సిబ్బంది నర్సింలు,జగన్, టిఏలు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట: బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని 41 వార్డు కౌన్సిలర్ సాయన్నగారి సుందర్ అన్నారు. భారత్ నగర్ అంగన్వాడి ఫస్ట్ సెంటర్‌లో ఆకుకూరలు, చిరుధాన్యాలు తినడం వలన కలిగే లాభాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ ఛాయాదేవి, సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడి టీచర్ల సువర్ణ, నాగరాణి, భవాని, శైలజ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మిరు దొడ్డి

బంగారు తెలంగాణ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని నూతనంగా నిర్మాణం చేస్తున్న సిసి రోడ్ నిర్మాణం పనులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎంచుకొని ప్రజల సమస్యలు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పేద ప్రజల పై భారం వేస్తున్నారని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య కోఆప్షన్ సభ్యులు , హైమద్ ,దిలీప్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయంలో చోరి

- విలువైన అభరణాలు,హుండి నగదు అపహరణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ పెద్దమ్మ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి అభరణాలు, హుండిలోని నగదు అపహరించుకుపోయిన సంఘటన మంగళవారం అలస్యంగా వెలుగులోకి వచ్చింది.స్థానికుల పిర్యాదు మేరకు ఎస్ఐ నరేందర్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.సుమారు రూ.30 వేల విలువైన వెండి,బంగారు ఆభరణాలతో పాటు హుండి నగదు సోమవారం రాత్రి అపహరణకు గురైనట్టు స్థానికులు పేర్కొన్నారు.స్థానికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాల స్వామి అధ్యక్షతన సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సంయుక్త సమావేశం జరగగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శోభన్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకమైన విధానాలను చేపడుతూ చట్టాలను మారుస్తూ వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా చట్టాలను చేయడం మూలంగా దేశవ్యాప్తంగా రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిందని ఆ ఉద్యమం సంవత్సరానికి పైగా ఢిల్లీ రాజధానిని ముట్టడించి కేంద్రం మెడలు వంచి చట్టాల రద్దు అయ్యేంతవరకు సమరశీల పోరాటం నిర్వహించిందన్నారు. ఆ ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయకపోవడం సరైన విధానం కాదని అన్నారు. దేశంలోని సాగు రంగాన్ని ప్రైవేటుపరం చేసి వ్యవసాయం కాంట్రాక్టీకరణ చేసేందుకు కేంద్రం అడుగులు వేస్తుందని అన్నారు. సుదీర్ఘ పోరాటంతో రైతాంగానికి వ్యతిరేకమైన మూడు చట్టాలను వెనక్కి తీసుకునేలా రైతులు ఉద్యమించారని అయినా కేంద్ర సర్కారులు ఏమాత్రం మార్పు రాలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సిఐటియు సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, రై సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బద్దిపడగ కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సర్పంచ్ తాడూరి రవీందర్, సహాయ కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, తాటోజు రవీంద్ర చారి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు పెరుగుతున్న ఆదరణ

- సీఐటీయూ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి ఏ. మల్లేశం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మెకి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని వారి డిమాండ్ల సాధన కోసం మరింత ఉధృత పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. మంగళవారం అంగన్వాడి ఉద్యోగుల సమ్మె 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి ఏ మల్లేశం సంఘీభావ ప్రకటిస్తూ మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమ్మెను విచ్చనం చేయాలని చూస్తున్న మిగతా ప్రజా సంఘాల నుండి, జేఏసీలో ఉన్న అంగన్వాడి టీచర్ నుండి కూడా పెద్ద సంఖ్యలో సిఐటిలో చేరి మేం కూడా సమ్మెలో ఉంటామంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిఐటియులో ఎర్రజెండాలో చేరుతున్నారని వారన్నారు ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన సమ్మె దారినే తమ హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మసిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ యూనియన్ నాయకురాలు లక్ష్మీ, కళావతి, అరుణ, అంజమ్మ రాజవ్వ, సరళ, కళవ్వ పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని అంగన్వాడి ఉద్యోగుల సమ్మె 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా బిక్షాటన చేసి ప్రభుత్వానికి నిరసన కార్యక్రమం తెలిపారు.అనంతరం సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి భాస్కర్ మాట్లాడుతూ గత 16 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం సరైనది కాదని విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా అంగన్వాడి ఉద్యోగులచే వెట్టిచాకిరి చేయించుకుంటుందని మండిపడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు ఐదు లక్షలు టీచర్‌కు రూ.10 లక్షలు ఇవ్వాలని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ,రిటైర్ అనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ ,విజయ , పద్మలత, స్వరూప,బాబాయ్,లక్ష్మి ,రమ, మంజుల,పుష్ప,తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మెదక్

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద డా. బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ గత 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం యూనియన్‌తో చర్చలు జరపాలన్నారు. ఇప్పటికే అంగన్వాడీలపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. అంగన్వాడీల సమ్మె కారణంగా సెంటర్లలో చిన్న పిల్లలు, బాలింతలకు పౌష్టికాహార ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వలన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి, జబీన, భారతి, నాయకులు రేణుక, స్వరూప, శ్యామల, తైమీన, సావిత్రి, ప్రమీల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి









- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాములు గోపాల్ స్వామి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆశా వర్కర్ల తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు మంగళవారం ఆశ వర్కర్ల సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు 28 వేల మంది పనిచేస్తుంటే వారికి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా పారితోషకాల పేరుతో తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. అది కూడారెగ్యులర్గా అందించడంలో లోపం ఉందన్నారు. కరోనా కాలంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని ప్రభుత్వం గొప్పలు చెప్పి వారికి 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పి నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు లాంటివి కల్పించాలని, పని బారం తగ్గించాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్ల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వరలక్ష్మి, బాలమణి, విజయలక్ష్మి, లలిత, కవిత, సంతోష విజయపద్మ సంరక్ష యాదమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

చాలీచాలని వేతనాలతో ఆశా కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని సిబిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఆశా కార్యకర్తలు సమ్మె చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొండిగ వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు అంజయ్య, పోచయ్య, ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు బాలమణి, మాలతి పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మె రెండవ రోజు మోకాళ్లపై కూర్చొని నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గత 32 సంవత్సరాల కాలంగా 28 వేల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని వీరంతా మహిళలు బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు.బీపీ,షుగర్, థైరాయిడ్ ,తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తూ, గర్భిణీ,బాలింతలు,చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు.కరోనా మహమ్మారి కాలంలో సైతం కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, భాగ్యలక్ష్మి, వసుంధర, శారద, సంతోష, శోభ, అనిత, లత, చంద్రకళ, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

కరోన సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు చెంద్రం ముదిరాజ్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోన సమయంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రజలకు సేవచేసిన ఆశాలను ప్రభుత్వం చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్య దర్శి కడారి నరేంద్ర కురుమ,ఓబీసీ మండల అధ్య క్షుడు సిద్దాల రాజశేఖర్ కురుమ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆశా వర్కర్ల 2వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరవధిక సమ్మె ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అన్నిటిని వర్తింపచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బాలమని మాలతి కవిత చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-కౌడిపల్లి

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గత రెండు రోజులుగా ఆశా వర్కర్లు కౌడిపల్లి పిహెచ్సి ఎదురుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. హెల్త్ కార్డులు ఈఎస్ఐ, పీఎఫ్ , ఉద్యోగ భద్రత సౌకర్యాలు ఆశాలకు ప్రభుత్వం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వసంత, శ్యామల, మంజుల, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలను అశాస్త్రీయంగా విడదీశారు

- ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య సంఘం అధ్యక్షులు రామాంజనేయులు
- 16వ రోజు దీక్షల్లో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను అశాస్త్రీయంగా విడదీయడంతో ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ప్రైవేట్ విద్యాసంస్థల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు అన్నారు. చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పాత బస్టాండ్ వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం 16వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్య సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు కూర్చున్నారు. ఈ సందర్భంగా నిరాహార దీక్షల నిర్వహణ కోసం రూ.2016 లను జేఏసీ నాయకులకు అందజేశారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంగా, తాలూకాగా ఉన్న చేర్యాల ప్రాంతం రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోయి ముక్కలు చెక్కలుగా విభజించారని తెలిపారు.దీక్షలకు చేర్యాల ఏఎంసి చైర్మన్ మల్లేశం గౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కర్క మహేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రాళ్లబండి కనకాచారి, ఉపాధ్యక్షులు పోతన అనిల్ కుమార్, ఉపాధ్యాయులు కాపర్తి రాజేశం, మట్ట దేవేందర్ రెడ్డి, ఇర్రి నర్సిరెడ్డి, లక్ష్మణ్, బాలకిషన్, అక్బర్ అలీ, నాగరాజు, నరేష్, రమేష్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, రాజబాబు, అజర్ హుస్సేన్, శ్రీకాంత్, ఫరీద్, శ్యామల, అంబిక, పోతన అనిత, కళావతి, మౌనిక, సమీనా, బూర్గు శ్రీనివాస్, బాలకృష్ణ, వెంకటేష్ దీక్షలో కూర్చున్నారు.జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, టిడిపి పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు తడక లింగం, జేఏసీ మండల నాయకులు ఈరి భూమయ్య తాడెం ప్రశాంత్, చంద శ్రీకాంత్, అంబటి అంజయ్య గౌడ్, బండకింది అరుణ్ కుమార్, పోతుగంటి ప్రసాద్, మేరిల్ల శ్రీనివాస్, తాడెం వెంకటస్వామి, బోయిని మల్లేశం, నీలం చింటు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేసిన ఎంపీ



నవతెలంగాణ - చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం డిసిసిబి బ్యాంకులో మంగళవారం పిఎసిఎస్ ఇబ్రహీంపూర్ సొసైటీ లబ్ధిదారులకు రుణమాఫీకంటే ముందే బ్యాంకు రుణం చెల్లించిన రైతులకు కెసిఆర్ ప్రవేశపెట్టిన రుణమాఫీ రావడంతో తిరిగి లబ్ధిదారులకు రైతు రుణమాఫీ చెక్కులను అందజేశారు. అనంతరం కన్యకా పరమేశ్వరి ఆలయంలో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే పద్మశాలి సంఘం సభ్యులు తమ సంఘానికి నిధులు మంజూరు చేయమని కోరగా కచ్చితంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తానని, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్లు కొండల్ రెడ్డి, మేకల పరమేష్, సెక్రటరీ శ్రీనివాస్, నరేష్, సందీప్, బ్యాంకు మేనేజర్ శశికాంత్ రెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల మంజూరు చేయడం హర్షనీయం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు నుండి నూతన మండలంగా ఏర్పడ్డ దూల్మిట్ట మండలానికి, సీఎం కేసీఆర్ కస్తూర్బా గాంధీ పాఠశాల మంజూరు చేయడం హర్షనీయమని. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలానికి కస్తూర్బా గాంధీ పాఠశాల మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం మంద యాదగిరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దూల్మిట్ట మండలాన్ని ప్రకటించడమే కాకుండా మండలానికి కస్తూర్బా గాంధీ పాఠశాలను మంజూరు చేసినందుకు సహకరించిన మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు , బి ఆర్ ఎస్ నాయకులు , పాల్గొన్నారు

యోగ క్రీడాకారులకు ప్రోత్సాహం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

యోగ సాధన నిరంతరంగా చేస్తూ జాతీయ స్థాయిలో మెడల్స్‌ను సాధించాలని, రాష్ట్రప్రభుత్వం యోగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ ఆఫీసులో మంగళవారం రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో మూడో స్థానంలో నిలిచిన సిద్దిపేట జిల్లా యోగ క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు అంజయ్య , తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి , యోగ శిక్షకులు తోట సతీష్ , సంధ్య , చిప్ప ప్రభాకర్ , రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

- ఎంపిపి కూర మాణిక్యరెడ్డి



నవతెలంగాణ-చిన్నకోడూరు

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్, విఠలాపూర్ గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలకు స్టీల్ వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్, బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తప్పకుండా ఈ వస్తువులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనకరాజు, ఎంపిపి ఉపాధ్యక్షులు పాపయ్య, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, సర్పంచ్ నవీన్, ఎంపీటీసీలు దుర్గారెడ్డి, సునీత సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సీఎం కేసీఆర్ లక్ష్యం

- మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్ మదనానంద శారదా క్షేత్రంలోని ఫంక్షన్ హాల్లో మండల మహిళా స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిత లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం సాగించడంతో జాతీయ ఉద్యమంగా మారి పార్లమెంటులో రిజర్వేషన్ బిల్లు అమలు చేశారన్నారు. అంగన్వాడీ,ఆశా వర్కర్ ల మాదిరిగా తమకు కూడా డ్రెస్ కోడ్ ఉండాలని వీఓ,సీసీలు అడిగారని,వారికి నేను డ్రెస్‌లు సమకూర్చుతామన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ మనోహరరావు,ఏపీడి రవీందర్, సిపిఎం రాజయ్య, ఎంపీడీఓ శ్రీధర్,ఏపీఎం ముగ్దు మ్ అలీ,మండల మహిళా అధ్యక్షురాలు నరెడ్ల స్వప్న,బంగారయ్య, మహిళా సంఘాల ప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్పటిక లింగేశ్వరాలయంలో ఎంపీ ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణంలో ప్రతిరోజు పరిశుభ్రత కోసం పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్ష శివిర్ అనే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సఫాయి మిత్రులకు హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు. శానిటేషన్ వర్కర్లందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెక్ చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్క కార్మికుడు పి పి ఆర్ కిట్లు ధరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్ , కౌన్సిలర్స్ నళిని దేవి ,బోజు రమాదేవి , స్వర్ణలత , భాగ్య రెడ్డి , లావణ్య , పద్మ , వేణు , శ్రీనివాస్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సౌమ్య , డాక్టర్ సదా కృష్ణ , బాల ఎల్లమ్, రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

అగ్రకుల పార్టీలతో ఏ నాటికైనా అన్యాయమే

- డీఎస్పీ పాదయాత్రలో లింగాల సురేశ్ మహారాజ్



నవతెలంగాణ-బెజ్జంకి

అగ్రకుల రాజకీయ పార్టీలతో ఏ నాటికైనా బడుగుబలహీన వర్గాల ప్రజలకు అన్యాయమే జరుగుతుందని డీఎస్పీ ని యౌ నా జ కౌ వ ర్గ నాయకులు లింగాల సురేశ్ మహారాజ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గడపగడపకు డీఎస్పీ పార్టీ పాదయాత్ర కార్యక్రమంలో నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు డీఎస్పీ నాయకులకు తిలకం దిద్ది ఘనస్వాగతం పలికారు. డాక్టర్ విశారధన్ మహారాజ్ అధ్వర్యంలో డీఎస్పీ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలన్నారు.డీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మెన్‌కు అభినందనలు



నవ తెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్, సభ్యులను నియమించగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను ఎస్సీ ఎస్టీ కమీషన్ కార్యాలయం హైదరాబాద్‌లో ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందనీ ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హత్యాచారాల నిరోధక చట్టం సంపూర్ణంగా అమలు జరిగేలా, నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు, మహిళల పై దాడులు,హత్యాచారాలు అరికట్టేందుకు కృషి చేయాలని, అన్యాయం జరిగిన బాధితులకు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు ప్రభుత్వం పక్షాన ఆదుకొని కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

6

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 27 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

షార్ట్ సర్క్యూట్‌తో నివాస పూరి గుడిసె దగ్ధం

లక్ష రూపాయలు ఆస్తి నష్టం



నవతెలంగాణ-వెల్దుర్తి : షార్ట్ సర్క్యూట్‌తో నివాస పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలో ఏదులవల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోళ్ల బుజ్జమ్మ భూములు రోజువారి లాగే పనులు ముగించుకొని కూలి పనులకు వెళ్తున్న క్రమంలో నివాస పూరిగుడిసెకు కరెంటు వైర్ షార్ట్ సర్క్యూ తో అకస్మాత్తుగా గుడిసెకు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. బియ్యం వంట సామాగ్రి బట్టలు రూ.30 వేలు నగదు మంటల్లో కాలిపోయాయి. సర్వం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు తాసిల్దార్ సిబ్బంది ఆర్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు.

వాసవి నగర్ గణపతిని దర్శించుకున్న ఏసీపీ రమేష్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మహా గణపతి ఆశీర్వాదంతో అందరూ సంతోషంగా ఉండాలని గజ్వేల్ ఏసీపీ రమేష్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి దర్శించుకున్నారు. అనంతరం మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఏసీపీ రమేష్‌ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ సంఘటితమై నిర్వహించుకునే వేడుకనే వినాయక చవితి అన్నారు. విఘ్నాలు అన్ని తొలగించే వినాయకుని ఆశీర్వాదంతో అందరూ బాగుండాలన్నారు. స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు సహాయ సహకారాలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నరని పేర్కొన్నారు. గణపతి విగ్రహాల నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సహనాజ్ సమీర్, వేద పండితులు శ్యామ్ పంతులు, నాయకులు ఎడెల్లి శ్రీనివాస్, ఏలూరి బాగయ్య, ఎల్ఐసి యాదగిరి, మల్లం శాంతం, దోమకొండ శ్రీనివాస్,సతీష్, నల్ల శివ, సహాయ యూత్ సభ్యులు గౌతమ్, దీపక్, రమేష్, వాసవి నగర్ కాలనీవాసులు, పాల్గొన్నారు.


పిల్లల బంగారు భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సెయింట్ మేరీ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యార్థుల లో విజ్ఞానం, నైపుణ్యాలను , క్రమశిక్షణను పెంపొందించడానికి పాఠశాల యజమాన్యం బీబీజి సంస్థతో వర్క్ షాప్‌ను నిర్వహించారు. మంగళవారం బీబీజి సంస్థ ఫ్లగ్ షిప్ అనే పేరుతో విద్యార్థుల సత్ప్రవర్తనతో వారి భవిష్యత్తును సరైన మార్గంలో నడుచుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ మోటివేటర్స్ ఉష కస్తూరి, నీరజ మాట్లాడుతూ ప్రేరణ అనే ప్రోగ్రాంను వర్క్ షాప్‌లను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు ప్రథమ గురువులు తల్లిదండ్రులేనని తమ పిల్లలు చేస్తున్న ప్రతి పనిని గమనించాలన్నారు. పాఠశాల నుంచి వచ్చిన తమ పిల్లలను ఆరోజు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను అడిగి తెలుసుకోవాలన్నారు. వాటిని పూర్తి చేసేందుకు సమయాన్ని కేటాయించి వారి భవిష్యత్తుకు సహకరించాలన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు అలవాటు పడడం వలన వారిలో మేధాశక్తి ,జ్ఞాపకశక్తి ఆలోచన శక్తి తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, మాట్లాడుతూ మన ఉపాధ్యాయులు, తల్లితండ్రులు కలసి పని చేసి విద్యార్థులను మంచి సన్మార్గంలో నడి పించవలచినదిగా కోరారు. తల్లి తండ్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్స్ విజయపాల్ రెడ్డి ,రాయప్ప, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ-కొండపాక

కుష్టి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్ సంతోషిలత అన్నారు.కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సిబ్బందికి కుష్టి వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. కుష్టి వ్యాధి మచ్చలను ప్రాథమికంగా గుర్తించాలని తెలిపారు. వ్యాధిని గుర్తించి మందులు అందిస్తే వ్యాధిని నిర్మూలించ వచ్చన్నారు. ఎండిటి చికిత్స పిహెచ్‌సి కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందన్నారు.వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు శ్రీధర్,రాష్ట్ర టీమ్ సభ్యులు లోకేందర్, నర్సిమ్మా రెడ్డి,హెచ్ఈఓ మక్బూల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో రైతుల విలువ పెరిగింది


ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

సీఎం కేసీఆర్ అందిస్తున్న ప్రభుత్వ పథకాల ద్వారా రైతుల విలువ పెరిగిందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం డిజి-మండి, డిజిటల్ రైతు బజారుగా మార్పునకై యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ క్రెడిట్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట రైతు బజారు ఇటు ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని అన్నారు. భూముల విలువ మూడు - నాలుగు రెట్లు పెరిగిందని, గతంలో బ్యాంకుల చుట్టూ మనం తిరిగేవాళ్లమని, ఇవాళ బ్యాంకర్లు మన చుట్టూ తిరుగుతున్నారన్నారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వికాస్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 50 మంది చిరు వ్యాపారులకు ముద్ర లోన్, డిజిటల్ కార్డ్స్, క్యూఆర్ కోడ్ కార్డులను వందమందికి అందించినట్లు తెలిపారు. 11 మంది ఆడ పిల్లలను దత్తత తీసుకొని వారి చదువుకు, పుస్తకాలకు, స్కూలు ఫీజులకు, బట్టలకు డబ్బులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓ ప్రభుత్వ పాఠశాలలో రెండు టాయిలెట్లను నిర్మించామని, ఇందిరానగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శానిటరీ తయారీ యూనిట్లు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ రీజినల్ మేనేజర్ రాఘవ, సిబ్బంది భరత్, రమేష్ , ధ్యాన్ చందు, సురేష్, గోపి, తేజ, మధు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చ విజిత-వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతల మైయమైన బిటి రోడ్‌పై నాట్లు వేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

తుక్కాపూర్ స్టేజి నుండి కాన్గల్ గ్రామం మీదుగా లింగంపేట రోడ్డు వరకు ఉన్న లింకు రోడ్డు పూర్తి గా గుంతల మయంగా మారిందని కాన్గల్ గ్రామ స్థులు ఆరోపించారు.మంగళవారం కాన్గల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై ఉన్న గుంతల నీళ్లలో నాటు వేసి నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ వర్షం పడితే రోడ్ చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని,చాలా మంది బైకులు నుండి జారిపడి కాళ్లు,చేతులు విరగడం,గాయాల పాల వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే రఘునందన్ రావు దృష్టికి తీసుకెల్లాలని కోరుతున్నామని అన్నా రు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బషీర్,ఉపాధ్య క్షులు స్వామి గౌడ్,మాదారం మల్లయ్య,మాజీ ఎంపిటిసి సత్తయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి యాదవ్,సీనియర్ నాయకులు షఫీ యుద్దీన్,బ్రహ్మానంద రెడ్డి, భూపాల్ రెడ్డి,సంగు పల్లి మల్లేశం,అంజిరెడ్డి,యూత్ నాయకులు చాన్ పాషా,నగేష్,కుమార్,భాను,యూత్ అధ్య క్షులు మహేష్, శ్రీరామ్, అదేవిధంగా తుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బరెంకల స్వామి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్



అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కేసిఆర్

మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ,, అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి అనంతరం నూతన బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు 10 సంవత్సరాల క్రితం గజ్వేల్ ఎలా ఉండేదో పాత చిత్రాలు చూపిస్తామన్నారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ కామారెడ్డిలో ఓటమి భయం ఇప్పటికే పట్టుకుందన్నారు. గజ్వేల్ అభివృద్ధి మోడల్ గా చేసింది తెలంగాణ ప్రభుత్వం అని ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను 60 సంవత్సరాలు దోచుకొని దాచుకున్న కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ అధికారం కోసం ప్రభుత్వంపై విమర్శ చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతారని ఎన్నికల తర్వాత చీపురు చాప చదువుకొని హైదరాబాదులో ఉంటారని, భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రజాప్రతినిధులు మాత్రం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. గజ్వేల్ చిల్డ్రన్ ఆసుపత్రి, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, సమీకృతం భవన సముదాయం, మహతి ఆడిటోరియం, రాజు పార్క్, రింగ్ రోడ్డు మరోసారి వచ్చి కాంగ్రెస్ నాయకులు చూడాలని ఆయన కోరారు. కోర్టు కేసుల వల్ల ఆగిపోయిన పనులను చూసి విమర్శలు చేయడం కాదన్నారు. కామారెడ్డి, గజ్వేల్ లో కాంగ్రెస్ అభ్యర్థులు ఉంటే డిపాజిట్ కూడా



రాదని ఆ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. సిగ్గుమాలిన విమర్శలు తప్ప అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. 60 సంవత్సరాలుగా అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ నిలిచిందని 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పరిపాలనలో మచ్చ కూడా లేదన్నారు. గత కాంగ్రెస్ హయాంలో తట్టెడు మట్టి కూడా తీయని నాయకులు ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ ఛైర్మన్ జకీర్, జెడ్పిటిసి మల్లేశం, కౌన్సిల్ సభ్యులు రజిత, గోపాల్ రెడ్డి, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, ఉప్పల మెట్టయ్య, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ కౌన్సిలర్ ఎగొండ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి

- సమిష్టిగా సమన్వయంగా విధులు నిర్వహించాలి
- పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



నవతెలంగాణ-తొగుట

విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని పోలీస్ కమి షనర్ ఎన్.శ్వేత ఆదేశిం చారు. మంగళవా రం వార్షిక తనిఖీల్లో భాగంగా తొగుట పోలీస్ స్టేషన్, తొగుట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి తొగుట పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాలు నాటిన మొక్కలను పరిశీలించారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలు, అబ్బాండెడ్ వాహనాలను పరిశీలించి త్వరగా డిస్పోజల్ చేయాలని అధికారులకు సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను సర్కిల్ కార్యాలయంలో ఉన్న రికార్డ్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు యొక్క పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహిం చాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు,అవార్డులు ప్రతినెలా అందిస్తు న్నామన్నారు. ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్లను పచ్చదనం పరి శుభ్రతతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందని ఎస్ఐని, సిబ్బందిని అభినందించారు. రోజుకు ఒకసారి హెచ్ఆర్ఎంఎస్ లో ఉన్న సర్వీస్ రికార్డ్స్ ను లీవ్ తదితర అంశాలను చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో గజ్వేల్ ఏసిపి రమేష్,తొగుట సీఐ కమ లాకర్, తొగుట ఎస్ఐ లింగం,ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

29న జరిగే సడక్ బందును జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌ను ప్రకటించాలని చేర్యాల ప్రాంత జేఏసీ నిర్వహిస్తున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 29 శుక్రవారం సిద్దిపేట-జనగామ ప్రధాన రహదారిపై ముస్యాల కేంద్రంగా నిర్వహించే సడక్ బందు లో వీరన్నపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జేఏసీ మండల కన్వీనర్, మాజీ సర్పంచ్ బొమ్మగోని అంజయ్య పిలుపునిచ్చారు. సడక్ బందును జయప్రదం చేయాలని మంగళవారం మండలంలోని వీరన్న పేట గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంతాన్ని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఏమాత్రం పట్టించుకోలేదని, ఒకప్పుడు 88 గ్రామాలతో ఒక వెలుగు వెలిగిన చేర్యాల తాలూకా కేంద్రం రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ఉద్దేశపూర్వకంగా ఈ ప్రాంతాన్ని నిర్వీర్యం చేసేందుకే కుట్రలు పన్నారని అన్నారు. చేర్యాల ప్రాంతంలో చెప్పుకునే విధంగా ఎక్కడ అభివృద్ధి చేపట్టింది లేదని, కొన్ని మండలాలను హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లో, కొన్ని మండలాలను సిద్దిపేట రెవెన్యూ డివిజన్ గా, ఏసీపీ, విద్యుత్తు విభాగాన్ని హుస్నాబాద్ లో చేర్చి అగ్రికల్చర్ అండ్ ఆర్టికల్చర్ విభాగాన్ని గజ్వేల్ లో చేర్చి నియోజకవర్గం జనగామ, ఎంపీ భోనగిరి ఈ రకంగా చేర్యాల ప్రాంత ప్రజలను పలు ప్రాంతాలకు వెళ్లే రకంగా అశాస్త్రీయంగా మార్చివేసి చేర్యాల ప్రాంత ప్రజల ఆత్మాభిమానాలను దెబ్బ తినే విధంగా నేటి టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గత 16 రోజులుగా చేర్యాల కేంద్రంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ పోరాటాన్ని ఉధృతం చేసేందుకై సడక్ బందు కార్యక్రమాన్ని ఎంచుకున్నామని సడక్ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ కొంగరి వెంకట్ మావో, గ్రామ కన్వీనర్ మంజ మల్లేశం, పైస లింగం అరిగే బాలయ్య , ఎలికట్టే నామ్దేవ్, బింగి చంద్రం, ఎలికట్టే నాగేశ్వర్, అరిగే సత్తయ్య, బింగి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలన



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల బూత్ లేవల్ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రత్యేక పర్యవేక్షణ అధికారిని క్రిస్టినా చెంగు జిల్లా కలెక్టర్ రాజార్షిషా పరిశీలించారు. ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితాలో తొలగింపు చేర్పుల జాబితాను పరిశీలించి చేర్పులు మార్పులు చేయాలని బూతు లెవెల్ అధికారికి సూచించారు. ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండకుండా పారదర్శకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసరావు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి తూప్రాన్ డిఎస్పి యాదగిరిరెడ్డి మాసాయిపేట తాసిల్దార్ జ్ఞానజ్యోతి ఆర్ఐధన్ సింగ్ రామయంపేట సిఐ లక్ష్మం బాబుతో కలిసి బూతు లెవెల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల ప్రత్యేక అధికారిని క్రిస్టినా చం గు మాట్లాడారు. పోలింగ్ ఓటర్ నమోదు తదితర అంశాలను పొలంకషంగా పరిశీలించి అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ప్రతాప్ రెడ్డి గతాన్ని గుర్తుచేసుకో

పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి



నవ తెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గతాన్ని మరిచి కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నట్లు పిసిసి కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . మాజీ మంత్రి షబ్బీర్ అలీని విమర్శించే స్థాయి ప్రతాప్ రెడ్డికి లేదని , ఆయన దయతోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో వంటేరు ప్రతాపరెడ్డికి కాంగ్రెస్ బీఫాం వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని స్పష్టం చేశారు . తొమ్మిదేళ్లు అవుతున్నప్పటికి గజ్వేల్ , ప్రజ్ఞాపూర్ బస్టాండ్లు పూర్తి కాలేదని , 5 వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరలేదని తెలిపారు. ముఖ్యంగా కమిషన్ల కోసమే రోడ్లు , భవనాలు నిర్మించగా , పేదలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలేమి చేపట్టలేదన్నారు. గజ్వేల్ అసెంబ్లీ నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన ప్రతాప్ రెడ్డి వందల కోట్ల ఆస్తి ఎలా కూడబెట్టాడని , ఆ కిటుకు ఏదో మాకు కూడా చెప్పాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ , మంత్రి హరీష్ రావులపై అవినీతి ఆరోపణలు చేసిన నువ్వు ఎన్నికల తర్వాత పదవుల కోసం బిఆర్ఎస్ పంచన చేరిన విషయం నిజం కాదా ? అని నిలదీశారు. మళ్లీ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తే నీ అవినీతి చిట్టాను బయటపెడతా మన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ , వర్గల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి , సందీప్ రెడ్డి , మాజీ ఎంపీపీ మోహన్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష , కార్యదర్శులు మొనగారి రాజు , నక్క రాములు గౌడ్ , నేతలు వెంకటేష్ గౌడ్ , నాగరాజు నేత , యాదగిరి , క్యాసారం బాబా , జహంగీర్ , శివులు , టిల్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం




నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్లి సంగమేశ్వర్ గత రెండు రోజుల క్రితం ఇంటి పై నుంచి జారి కిందకు పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ మేఘాల సంతోష్ కుమార్ మంగళవారం బాధిత కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయంగా రూ.10వేలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని పేద ప్రజలకు ఎక్కడైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కార్యకర్తల ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ నెల్లి కిష్టయ్య, గ్రామ యువత అధ్యక్షులు కనబోయిన మహేష్, సభ్యులు పోచయ్య, సత్తయ్య, రమేష్, శ్రావణ్, వెంకటేశం, సత్తయ్య, శ్రీశైలం, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని రంగాయపల్లి గ్రామ చెరువులో ప్రమాదవశాత్తు పడిన ఘటనలో నలుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఫిరంగి లావణ్య చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ఆర్థిక సహాయం అందించారు. ఇలాంటి ఘటన జరగడం చాలా దురదృష్టకరమన్నారు మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. ప్రజలు చెరువులలో కుంటలలో చెక్ డ్యామ్‌లలో వెళ్లేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలను చెరువులు, కుంటల దగ్గరికి తీసుకువెళ్ల వద్దన్నారు. ఎంపీ వెంట నాయకులు పురం రవి ముదిరాజ్. గ్రామ సర్పంచ్ నాగభూషణం తదితరులు ఉన్నారు.

ఫామ్ ఆయిల్ పంటను సాగు చేసుకోవాలి

నవతెలంగాణ-రేగోడు

సాగునీటి సౌకర్యం ఎక్కువ ఉన్న రైతులు ఫామ్ ఆయిల్ వంటను సాగు చేసుకోవాలని ఏవో జావిద్ అన్నారు. పంట సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఈ పంట నాలుగు సంవత్సరాలలో చేతికి వస్తుందని సూచించారు.ఎంపీపీ సరోజన సాయిలు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో పలుచోట్ల నల్లాలకు చె్రాలను తొలగించడం వలన నీటి సమస్య వస్తుందని చె్రాలను తొలగించిన వారిపై చర్యలు తీసుకునే బాధ్యత సర్పంచులు, కార్యదర్శులదే అని మిషన్ భగీరథ ఏఈ రవికుమార్ అన్నారు. పలు అంశాలపై సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినీల, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటు మియా, మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిరెడ్డి ,ఎంపిటిసిలు నర్సింలు, సంగీత,సర్పంచులు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సుంకే రమేష్ ,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవీందర్,నర్సింలు,సునీల్ కుమార్, అనిత, నిర్మల, విజయలక్ష్మి ,డాక్టర్ శ్వేత, ఏపీవో జగన్ మోహన్ సింగ్ పిఆర్ ఏఈ ఈశ్వర్ నాయక్,ఎంఐఎస్ శ్వేత ,ఐసిడిఎస్ సుప్రవైజర్ కృష్ణవేణి పాల్గొన్నారు

దళితులకు వరం దళిత బంధు


మూసాపేట సర్పంచి నడిపి లావణ్య రవి



నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం దళితులకు వరం లాంటిదని మూసాపేట సర్పంచ్ నడిపి లావణ్య రవి అన్నారు . మంగళవారం ఆమె మాట్లాడుతూ దళితులను మరింత ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. తమ గ్రామానికి 7 మంది లబ్ధిదారులకు దళిత బంధు మంజూరైనట్లు ఆమె తెలిపారు. మంజూరు చేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డికి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండో విడతలో తమ గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారతో దళిత బంధు ఎక్కువ వచ్చేలా కృషి చేస్తానన్నారు.

వెంకటేశ్వరాలయంలో అన్నదానం



నవ తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ గ్రామానికి చెందిన ఓ చిరు వ్యాపారి బొట్ల సత్యనారాయణ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కల్యాణ వెంకటేశ్వర ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నాన్నారు. దానం అనేది చేసిన కొద్ది ఐశ్వర్యం పెరుగుతుంది తప్ప తరగదన్నారు. తనలాగే కొంతమంది ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

వినాయక మండపాల్లో అన్నదానం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలో వివిధ గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నంగునూరులో మాజీ సర్పంచ్ సాదుల రాణి ఆత్మరాములు ఇంటి సమీపంలో ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. వినాయక నవరాత్రోత్సవంలో అన్నదానానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాలనీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


పాపన్నపేట స్నేహ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేట కుమ్మరి గైని పోచమ్మ గుడి గణేష్ మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద ఉత్సవాలలో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజా కార్యక్రమాలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కొనసాగాయి, మధ్యాహ్నం అన్నదానం ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ అన్నదాన కార్యక్రమం పాపన్నపేట గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి వంజరి బాలకిషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

బంగారు పతకాలు గెలిచిన ఫారెస్ట్ కళాశాల విద్యార్థినీలు



నవతెలంగాణ ములుగు

సిద్దిపేట జిల్లాలో ఈనెల తేది 23 తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి సిద్దిపేట టోర్నమెంట్‌లో ఫారెస్ట్ కళాశాల విద్యార్థినిలు 18మంది పాల్గొన్నారు. అందులో వివిధ అంశాలలో పాల్గొన్న విద్యార్థులు బంగారు పతకాలు 4 వెండి పతకాలు, 2 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ ప్రియాంకా వర్గిస్ విద్యార్థులను అభినందించారు. కళాశాలకు మరిన్ని బహుమతులు తేవాలని కళాశాల పేరును ఉన్నతస్థాయిలో నిలిచేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటెశ్వర్లు, కళాశాల అధ్యాపక బృందం, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ నర్సాపూర్

చాకలి ఐలమ్మ పోరాట ప్రతిభను స్ఫూర్తిగా తీసుకుని మరింత ముందుకెళదామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామంలో దాత గోలిపల్లి ధర్మారెడ్డి సహకారంతో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు పట్టించుకోకపోగా తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ ప్రభుత్వం అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించడమే కాకుండా పాఠశాల పాఠ్యాంశాల లో ఐలమ్మ జీవిత చరిత్రను చేర్చిందని ఆయన అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోనే మొట్టమొదటగా పెద్దగొట్టి ముక్కులలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రజకులకు చాకలి ఐలమ్మ పేరిట కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

గ్రామంలో సమస్యలను పరిష్కరించాలి

పెద్దగొట్టిముక్కుల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన కొంతమంది రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం రాలేదని, వారికి నష్టపరిహారం ఇప్పించాలని, గతంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు చేయాలని, దళితులకు దళిత బందు అందించాలని, బీసీ బందు పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి బీసీ బందు మంజూరు చేయాలని, పెద్దగొట్టిముక్కుల నుండి గుమ్మడిదల వరకు ఉన్న బీటి రోడ్డును రిబీటి చేయాలని మండల ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నవీన్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి,ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపసర్పంచులు నవీన్, కాముని శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు గరుడ స్వామి, ఉపాధ్యక్షులు నర్సిములు,దొంతి గోపాల్, కొంతాన్ పల్లి ఎంపీటీసీ ఇందిరా శ్రీనివాస్, ఆత్మకమిటీ డైరెక్టర్లు ఆంజనేయులు, రాంచంద్రం గౌడ్, సూర్యం చౌహన్, డైరెక్టర్ అల్లాడి వీరేశం, మురళీధర్ రెడ్డి, చెరుకుపల్లి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్ రెడ్డి,యువత అధ్యక్షులు పవన్ గుప్త, ఉపాధ్యక్షులు షేక్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీయొద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సామల వెంకటేష్, భూమా లింగం, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అందోల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అగ్నివీర్‌లో ఎంపిక

నవతెలంగాణ-జోగిపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు శ్రీకాంత్, లక్ష్మీనారాయణ అగ్నివీర్ ఇండియన్ ఆర్మీ ర్యాలీలో సైనికులుగా ఎంపిక ఎంపికయ్యారు. శారీరక దారుఢ్య పరీక్షలలో నెగ్గి ఎన్‌సిసి ధృవపత్రం ప్రత్యేక మార్కులతో అగ్నివీర్ సెలెక్ట్ అయ్యారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.దేవిదాస్, ఎన్‌సిసి అధికారి ఎ.మాణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి..బి.శ్రీనివాస్, కె.రమేశ్, కొండల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి అభినందనలు తెలిపింది. పాఠశాల ఎన్‌సిసి క్యాడెట్లు కూడా శుభాకాంక్షలు అందచేసారు.

వినాయక మండపం వద్ద మహా అన్నదానం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్‌లో గల గణేష్ మండపం వద్ద బీఆర్ఎస్ సీనియర్ నేత, కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సుమారు మూడు వేలమంది భక్తులు హాజరయ్యారు. గత 20 ఏళ్లుగా ఇక్కడ గణేశుడి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, కౌన్సిలర్ బీరప్ప యాదవ్, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాదయ్య గౌడ్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

కూలిన తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ..

నవతెలంగాణ-జహీరాబాద్

గుర్తు తెలియని వాహన తగిలి.. జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ కూలిపోయింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండ్రోజులుగా వర్షాలు కురుస్తుండగా.. కోర్టులో పని నిమిత్తం వచ్చిన వారు తమ వాహనాన్ని ప్రహరీకి తగిలించడంతో కూలి పోయింది. ఈ కూలిన గోడ నుంచే కోర్టు, ఆర్డీవో కార్యాలయాలకు ప్రజలు నేరుగా వెళ్నారని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీని పునర్నించాలని కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు. ప్రహరీ లేకపో వడంతో పశువులు, జంతువులు కార్యాలయాల్లోకి వస్తున్నాయని అధికా రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు రెవెన్యూ సిబ్బంది తెలి పారు. ఎన్నికలు సమీపిస్తున్నందున సాధారణ ప్రజలతో పాటు..నామినేషన్లు దరఖాస్తులు, ఓటర్ లిస్ట్‌ల కోసం జనాలు ఎక్కువగా వస్తారని..వెంటనే ప్రహరీని నిర్మించాలని కోరుతున్నారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జనాలు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్, గంగావార్ క్రాంతి సేన యూత్ కమిటీ, మామిడ్గితో పాటు పలు గ్రామాలలో తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడిని.. మంగళవారం భక్తిశ్రద్ధలతో తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. యువకులు, ఉత్సవ కమిటీ యువకులు పాటలు పాడుతూ సంబురంగా గణనాథుడికి బై బై చెప్పారు. కాగా హద్నూర్ ఎస్సై రామునాయుడు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు.

రేపు హెూప్ న్యూరో ఆధ్వర్యంలో కార్డియాక్ 3కే రన్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ హృదయ, ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా హెూప్ న్యూరో అండ్ కార్డియాక్ హాస్పిటల్ సంగారెడ్డి ఆధ్వర్యంలో రేపు(గురువారం) కార్డియాక్ 3కే రన్ నిర్వహించనున్నట్టు డా.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐబీ నుంచి దొడ్డి కొమురయ్య విగ్రహం వరకు 3కే రన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేనేత సహకార సంఘం చైర్మెన్ చింతా ప్రభాకర్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్‌తో పాటు పట్టణ ప్రముఖులు హాజరవుతారన్నారు. గుండె, మెదడు సంబంధ రోగాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. కార్డియాలజిస్ట్ డా. అనిల్ మాట్లాడుతూ.. ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు అందిస్తారన్నారు. ఈసీజీ పరీక్షలు, మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి.. మరో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల ప్రకారం.. అస్సాం, గుహటికి చెందిన బిష్ జిత్ బర్మన్ (25), పోడం కర్మాకర్ ఇద్దరు మంగళవారం సాయంత్రం సంగారెడ్డి వైపు నుంచి ఇస్నాపూర్ వైపు బైక్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని ఇస్నాపూర్ శివారులో గల జాతీయ రహదారిపై వారిని టిప్పర్ వెనకాల నుంచి ఢీకొనడంతో భర్మన్‌కు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోడం కర్మాకర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం..

నవతెలంగాణ-కంది

మండలంలోని చేర్యాల గ్రామానికి చెందిన యూసుఫ్ పాష(32), ఆయన భార్య మధ్య గతకొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈనెల 25న ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన అతడు తిరిగి రాలేదు. చుట్టు పక్కన వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

'టి.బి నివారణలో పరిశ్రమల పాత్ర'పై అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని జనప్రియా హోటల్‌లో 'టి.బి నివారణలో పరిశ్రమల పాత్ర'పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.బి లక్షణాలను గురించి.. టిబీ ప్రభావం ఇండస్ట్రీలో పనిచేస్తున్న కార్మికులపై ఏవిధంగా చూపుతోందో జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ జి. రాజేశ్వరి వివరించారు. జిల్లా స్థాయిలో టీ.బీ నివారణ కొరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను గురించి తెలిపారు. టీ.బీ నివారణకు ఇండస్ట్రియల్ కృషి అవగాహన కల్పించుటలో అవసరమన్నారు. అనంతరం రాష్ట్ర క్షయ నివారణ ఐయిసీ ఆఫీసర్ జితేంద్ర మాట్లాడుతూ.. ఇండస్ట్రీలు తమ పరిధిలో కమిటీలు వేసుకొని టీ.బీ నివారణకు కృషి చేయాలన్నారు. టీబీ రాష్ట్రటెక్నికల్ ఆఫీసర్ వాసు మాట్లాడుతూ.. ఎన్‌టిఈపి ద్వారా అనేక సేవలు టీబీ నివారణ కొరకు అందించబడుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవడానికి పరిశ్రమలు చొరవ తీసుకోవాలన్నారు. టీబీ అలర్ట్ ఇండియా హెడ్ ప్రోగ్రామ్స్ తమ సంస్థ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరంగా తెలియజేస్తూ.. బీటీబీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 37 లక్షల మందికి స్క్రీనింగ్ చేసామన్నారు. అందులో 4013 పాజిటివ్ కేసులు గుర్తించామని, అందరి సహకారంతో ఇది సాధ్యపడిందన్నారు. రాబోయే రోజులలో పరిశ్రమలు మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్ వరుణ్ బావేరాజెస్, యమ్ ఎస్ ఎన్ ల్యాబ్స్, ఎవరెస్ట్ ఇండస్ట్రీ, గ్లాండ్ ఫార్మా, న్యూల్యాండ్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఏఆర్ఎల్ టైర్స్, ఏసీ టైర్స్, పారాగాన్ ఇండస్ట్రీస్, లక్ష్మీకాంత ఇండస్ట్రీ, క్లినివెంట్ మైలాన్, ఎమ్ వై కె లాటిక్రీట్ సంబంధించిన ప్రతినిధులు హాజరుకాగా బ్రేక్ ఇన్ ద బ్యారియర్స్ ప్రాజెక్టు టీం మెంబెర్స్ పురుషోత్తం, కృష్ణ, కే చంద్రకళ, గోవింద్, అశోక్, ఎన్‌టిఈపి సిబ్బంది, నర్సిరెడ్డి, ఏసీఎస్ఎం కోఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో గందరగోళం



నవతెలంగాణ- కొండాపూర్

ఐదేండ్ల క్రితం ఎన్నికల సమయంలో ప్రకటించిన రైతు రుణమాఫీని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా.. రైతులను గందరగోళం చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య ఆరోపించారు. మండలంలోని తెర్పోల్ గ్రామంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. నేటికి 70 శాతం రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రుణమాఫీలో ఉన్న గందరగోళం తొలిగించి 11 డిసెంబర్ 2018 నాటికి రుణం తీసుకున్న రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని ఎలాంటి మినహాయింపు లేకుండా అమలు చేయాలన్నారు. రుణమాఫీ ఆశ చూపి అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్.. ఐదేండ్లు గడిచినా ఆ హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చకపోవడం సరికాదన్నారు. మొదటి విడతలో రూ.25వేలు, రెండోవ విడతలో రూ.50వేలు ప్రకటించినా.. రైతులకు కూడా రుణ మాఫీ కాలేదన్నారు. సెప్టెంబర్ రెండోవారం నాటికి సంపూర్ణ రైతు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. అప్పులు సకాలంలో చెల్లించలేదని.. రైతుల అకౌంట్స్ హోల్డ్ చేస్తున్న దుస్థితి నెలకొన్నదన్నారు. ఏదో ఒక సాకు చెబుతూ.. రుణమాఫీ డబ్బులను రైతుల అకౌంట్లో బ్యాంకులు జమ చేయడం లేదన్నారు. ఈ గందరగోళ పరిస్థితిని వెంటనే సరిదిద్ది.. రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశం, నాయకులు రాజు, మల్లయ్య రైతులు బాలయ్య,జానీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళవారానికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల గత ఆరు నెలల పెండింగ్ బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. దసరా నుండి ప్రారంభం కానున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని టీచర్ల పర్యవేక్షణలో పాఠశాలలోనే మధ్యాహ్న భోజన కార్మికులతో



చేయించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులతో కాకుండా బయటి వారికి ఇచ్చే విధానాన్ని విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహయ కార్యదర్శి బి.లక్ష్మి, గోపాల్, మంజుల, స్వప్న ప్రభావతి, అంజమ్మ, సురేఖ, మనమ్మ, రేణుక, చిట్టెమ్మ సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, ఆశ వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు



నవతెలంగాణ-ఝరాసంగం

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్ల చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలతో మండలాధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ మద్దతు తెలిపారు. అదేవిధంగాఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మండల ప్రజా పరిషత్ తరపున తీర్మానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 25000 అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్లకు 18 వేల వేతనం అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ దేవదాసు, వైస్ ఎంపీపీ మల్లన్న పాటిల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముల్తాని, నాయకులు సంగ్రామ్ పాటిల్, సంగన్న ముదిరాజ్, బస్వరాజ్ పటేల్, పెంటయ్య చంద్ర శేఖర్ పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, అన్వార్, శ్రీనివాస్ రెడ్డి, గుండప్ప, నర్సింలు, శ్రీనివాస్, రాజు బానోత్, తదితరులు పాల్గొన్నారు.



తాళాలు పగలగొట్టిన వారిపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

అంగన్వాడీ ఉద్యోగులు చట్టపరంగా సమ్మె చేస్తుంటే.. సమస్యలను పరిష్కరించకుండా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి అన్నారు. తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో మంగళవారం అంగన్వా డి టీచర్లతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 16 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగు లు పనికి తగ్గ ఫలితం ఇవ్వాలని, తమ న్యాయ మైన డిమాండ్లను తీర్చాలని సమ్మె చేస్తున్నా రన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించ పోవడం సరికాదన్నారు. పైగా ఇతర డిపార్ట్‌మెం టుకు సంబంధించిన వారిని బెదిరించి అం గన్వాడీ సెంటర్లు తెరవాలని బలవంతంగా తాళాలు పగల గొట్టడం ఎంతవరకు సమంజస మన్నారు. కార్యక్రమంలో కల్పన, విజయ, సంధ్యారాణి, కృష్ణవేణి, మధుబాల, పద్మ పాల్గొన్నారు.



'సంపూర్ణ సురక్ష' క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

స్కోప్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపాల్టీలో 'సంపూర్ణ సురక్ష' క్లినిక్‌ను మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ హెచ్ఐవి రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రతీ ఒక్కరికి హెచ్ఐవి పరీక్షలను ఈ క్లినిక్‌లో చేస్తారు. పాజిటివ్ వస్తే.. రెండో టెస్టుగా ఐసిటిసి సెంటర్లలో కన్ఫర్మేషన్ టెస్ట్ చేస్తారు. అప్పుడు నిర్ధారణ అయితే ఏఆర్టి సెంటర్లలో లింకప్ చేసి మందులు ఇప్పిస్తారు. స్కోప్ అనే స్వచ్ఛంద సంస్థ 2007 నుంచి ఇప్పటివరకు ఇలాంటి సేవలు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో స్కోప్ స్వచ్చంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కన్నబోయిన ఉప్పలయ్య, డీపీఎం డైన్నాల ప్రవీణ్‌కుమార్ మరియు స్కోప్ సిబ్బంది సావిత్రి , లక్ష్మి, మధు, ప్రేమ్ కుమార్, డీలర్ కృష్ణారెడ్డి మరియు బొల్లారం ప్రజలు పాల్గొన్నారు.



మండపంలోని లడ్డూ దొంగతనం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట్‌లో గల గణేష్ మండపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు లడ్డూ దొంగతనం చేసినట్టు మండప నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమై జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ముగ్గురు నిందితులు ద్విచక్ర వాహనంపై వచ్చి విగ్రహం చుట్టూ ఉన్న రక్షణ కవచాలు తొలగించి లడ్డూను ఎత్తుకె ళ్లారన్నారు. ఇది సీసీ కెమెరాల్లో రికార్డు అయిందన్నారు. నిందితులను పట్టుకుని విచారణ చేస్తున్నట్టు జహీరాబాద్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.